ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

FRIDAY 07TH AUGST 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 142 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 07 ఆగస్టు 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :142 వెల : రూ. 3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## గోపాలపురం పాఠశాలకు రూ.25లక్షలు మంజూరు

### ముఖ్యమంత్రి ఆదేశాలతో పాఠశాలను సందర్శించిన కలెక్టర్

హైదరాబాద్,ఆగస్ట్6 గోపాలపురం ప్రాథమిక పాఠశాలలోగదుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25లక్షలు మంజూరు చేసింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంగోపాలపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గదులు శిథిలమైన తీరుపై పత్రికలో ప్రచురితమైన కథనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే పాఠశాలను సందర్శించి, వసతులకల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ దివాకరంను సీఎం రేవంత్ ఆదేశించారు.



## 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

- అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యం
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్6 తెలంగాణలో నూతన పీడీఎస్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం తుది ముహూర్తం ఖరారు చేసింది. ఆగస్టు 15న స్వాతంత్ర్య

మిగతా 2వ పేజిలో..

# ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం

### గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి

ఖమ్మం,ఆగస్ట్6: ఏదులాపురం మున్సిపాలిటీ గుది మళ్లలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. ఆగస్టు 15న స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్లు అందజేస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం, అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి నెలకు నిర్ణీత ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ పథకం ద్వారా వృద్ధులు, విధవలు, నేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ బాధితులకు నెలకు రూ. 2,016 చొప్పున పింఛను అందజేస్తున్నారు. అలాగే దివ్యాంగులకు, తీవ్రమైన శారీరక రుగ్మతలు ఉన్నవారికి నెలకు రూ. 4,016 లభిస్తోంది. అంతేకాకుండా ÷ల్గ÷లేరియా బాధితులకు కూడా ప్రతి నెలా రూ. 2,016 ఆర్థిక సాయం అందుతోంది. సమగ్ర భూ సర్వే



చేపట్టి 'భూ భారతి' ద్వారా లబ్దిదారులకు డిజిటల్ మ్యాప్‌తో సహా భూమి హక్కు పత్రాలు అందజేసే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అనర్హుల వద్ద ఉన్న పాస్ పుస్తకాలను రద్దు చేస్తామని, అర్హులైన పేదలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు. అలాగే రెండు మూడు రోజుల్లోనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభిస్తామని పేర్కొన్నాడు. అంతే కాకుండా.. రాబోయే మొదటి పంటకే సాగునీరు అందిస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం పేదల భరోసా కోసం నిరంతరం శ్రమిస్తుందని ప్రజలు ఎవరూ అధైర్యపడకూడదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు.

మిగతా 2వ పేజిలో..

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

- నైనీ గనుల నుంచి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గురాక
- జైపూర్ వద్ద రైలుకు స్వాగతం పలికిన అధికారులు
- బొగ్గు రాకపై డిప్యూటి సిఎం భట్టి ఆనందం



మంచిర్యాల,ఆగస్ట్6 సింగరేణి చరిత్రలో మరో మైలురాయి చేరింది. ఒడిశాలోని సింగరేణి నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్ తెలంగాణకు చేరింది. మంచిర్యాల జిల్లా జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి బొగ్గు రైలు చేరుకుంది. సింగరేణి అధికారులు రైలుకు ఘన స్వాగతం పలికారు. 59 వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల జీ–10 గ్రేడ్ బొగ్గు వచ్చింది. ఈసందర్భంగా సింగరేణి యాజమాన్యం, కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు చేరుకుంది. ఈ పరిణామపం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. గురువారం ఈ థర్మల్

మిగతా 2వ పేజిలో..

## జయశంకర్ సార్‌కు సిఎం రేవంత్ నివాళి



హైదరాబాద్,ఆగస్ట్6 ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సిద్ధాంతకర్తగా తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని ఆయన కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## నన్ను ఎవరూ ఆపలేరు: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,ఆగస్ట్6 ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో విద్యార్థులతో రాహుల్ గాంధీ నిర్వహించాల్సిన సమావేశానికి అనుమతి రద్దు కావడం వివాదంగా మారింది. ఆగస్టు 8న జరగాల్సిన 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి రెండు రోజుల ముందే వేదిక అనుమతిని రద్దు చేశారు. ఈ కార్యక్రమం జరగాల్సిన కేపీ గ్రౌండ్ యజమాని అయిన కాయస్థ పాఠశాల ట్రస్ట్.. అలహాబాద్ హైకోర్టు ఆదేశాలను కారణంగా చూపిస్తూ అనుమతిని వెనక్కి తీసుకుంది.

మిగతా 2వ పేజిలో..


## గోదావరి ప్రాజెక్టులకు సమాధి

- ఎపి డైరెక్షన్‌లో నడుస్తున్న జీఆర్ఎంబీ
- తెలంగాణకు జై అనని రేవంత్ సిఎంగా ఉన్నారు
- జయశంకర్ ఆరాటం..కెసిఆర్ పోరటంతోనే తెలంగాణ సాకారం
- జయశంకర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన హరీష్ రావు



సిద్దిపేట,ఆగస్ట్6 కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ఈరోజు తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని హరీశ్ రావు

మిగతా 2వ పేజిలో..



## డిజిటల్ చెల్లింపులపై ఛార్జీలు

### బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ,ఆగస్ట్6 యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సహా కొన్ని డిజిటల్ చెల్లింపు విధానాలపై ఛార్జీలు విధించే అవకాశాన్ని కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్–2007లో సవరణలు చేసే ఈ బిల్లు ద్వారా బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలకు కొన్ని ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై రుసుములు వసూలు చేసే అవకాశం కల్పించనున్నారు. లోక్‌సభ ఆమోదించిన సవరణ బిల్లు ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం నోట్గి÷ చేసే కొన్ని ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు ఛార్జీలు వసూలు చేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ వసూలు చేయకుండా ఉన్న

మిగతా 2వ పేజిలో..

## జొన్న రైతులకు శుభవార్త

### రూ. 994 కోట్ల బకాయిలు బ్యాంకు ఖాతాల్లో జమ

హైదరాబాద్,ఆగస్ట్6 తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో నిర్వహించిన సమీక్షా

మిగతా 2వ పేజిలో..

## సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.దేశ అవసరాలకూ సింగరేణి బొగ్గు కీలకమని గుర్తు చేశారు. కొత్త కోల్ బ్లాకుల కోసం ప్రయత్నాలు కొనసాగు తాయని తెలిపారు. సింగరేణిని కాపాడుకుంటామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నైనీ గనుల నుంచి బొగ్గు రాకతో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు ఆ కొరత తీరిందని వివరించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి రైలు వ్యాగిన్ చేరుకోగానే.. ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. 9 బాక్స్ వ్యాగన్లలో మొత్తం 4,000 టన్నుల జీ-10 రకం బొగ్గు ఒడిశాలోని నైనీ గని నుంచి గురువారం ఉదయం జైపూర్‌కు చేరుకుంది. సింగరేణి కాలరీస్ నుంచి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రాష్ట్రం వెలుపల ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించి సొంత థర్మల్ ప్లాంట్‌కు రవాణా చేయడం ఇదే తొలిసారి. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం వెనుక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అలుపెరగని కృషి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారని పేర్కొంది. అనుమతుల కోసం భట్టి విక్రమార్క స్వయంగా రెండుసార్లు ఒడిశా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ఆటంకాలన్నీ తొలగించారని సర్కార్ స్పష్టం చేసింది. అనంతరం 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆ శ్రమ ఫలితంగా నైనీ గని నుంచి బయలుదేరిన తొలి రైలు 1,131 కిలోమీటర్లు ప్రయాణించి తెలంగాణ గడ్డపైకి చేరుకుంది. 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా ఏకంగా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ-10 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి కేటాయించిన ఈ నైనీ గని, మొత్తం 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ గని జీవితకాలం 36 సంవత్సరాలు కాగా, ఏడాదికి కోటి టన్నుల (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో నడవనుంది. నైనీ నుంచి నాణ్యమైన బొగ్గు రాకతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో ఇకపై ఎలాంటి ఆటంకాలు ఉండవని, భవిష్యత్తు తరాలకు నిరంతర ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టమవుతోంది. సింగరేణి కీర్తి కిరీటంలో ఈ నైనీ బొగ్గు గని మరో వజ్రంగా నిలిచిపోనుంది.

## డిజిటల్ చెల్లింపులపై ఛార్జీలు

నిబంధనలో మార్పులు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను నిర్వహిస్తున్న బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు, మౌలిక సదుపాయాల సంస్థలకు స్థిరమైన ఆదాయ మార్గాన్ని కల్పించడమే ఈ మార్పుల ఉద్దేశమని ప్రభుత్వం చెబుతోంది. వినియోగదారులు, చిన్న వ్యాపారులపై పెద్ద భారం పడకుండా చిన్న మొత్తంలో రుసుములు విధించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభలో ఈ బిల్లును చర్చ లేకుండానే ఆమోదించారు. ప్రస్తుతం జఖవ వంటి డిజిటల్ చెల్లింపు విధానాలపై ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే ప్రతిపాదిత చట్ట సవరణలతో కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించే కొన్ని ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై ఛార్జీలు విధించే అవకాశం ఉంటుంది.

## జొన్న రైతులకు శుభవార్త

సమావేశంలో రాష్ట్ర రైతాంగానికి తీపి కబురు అందించారు. జొన్న పంట కొనుగోళ్లకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన రూ. 994 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ధాన్యం, పంటల కొనుగోలు విధానం వేగవంతంగా, పారదర్శకంగా సాగుతోందని, ఇది మొత్తం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన వ్యాఖ్యానించారు.అలాగే రాష్ట్రంలో ఎరువుల పంపిణీని మరింత పారదర్శకం చేసేందుకు రూపొందించిన 'తెలంగాణ ఎరువుల యాప్' విజయవంతం కావడంతో, దాని ప్రమాణాల ఆధారంగానే కేంద్ర ప్రభుత్వం 'ఫెర్టిలైజర్ ఫీల్డ్ స్టాఫ్' (ఈఈఎ) వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. ఈ నూతన ఎరువుల పంపిణీ విధానాన్ని నేటి నుంచి మరో 10 జిల్లాలకు విస్తరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, రైతులకు అవసరమైన ప్రోత్సాహకాలు, అవగాహన అందించాలని ఆదేశించారు. తెలంగాణను ఆయిల్ పామ్ ఉత్పత్తిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. ఇదే సమావేశంలో చేనేత రంగానికి సరికొత్త సాంకేతికతను జోడించేలా నిర్వహించిన హ్యాండ్లూమ్ హ్యాకథాన్ లో విజేతగా నిలిచిన ప్రతిభావంతులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికుల నైపుణ్యానికి సాంకేతికత తోడైతే మార్కెటింగ్ రంగంలో అద్భుతాలు సృష్టించవచ్చని పేర్కొన్నారు. అన్నదాతల సంక్షేమం, వ్యవసాయ రంగం బలోపేతమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో ఆయుర్వేద వైద్యుడి

కరీంనగర్,ఆగస్ట్6 అనుమానాస్పదస్థితిలో ఆయుర్వేద వైద్యుడి మృతి చెందాడు. ఈ సంఘటన అలుగునూరులో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. కరీంనగర్ రూరల్ మండలం ఎలబోతారం గ్రామానికి చెందిన మారం సంపత్ అనే వ్యక్తి అలుగునూరులో కొన్నేళ్ల క్రితం నుండి ఆయుర్వేద వైద్యం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం ఓ గుర్తు తెలియని మహిళ వైద్యం కోసం సంపత్ వద్దకు వచ్చింది. అనంతరం వైద్యం చేయించుకున్నట్టు వెళ్లిన ఆమె కొద్దిసేపటికి హడావుడిగా బయటకు వెళ్లి ఆటోలో వెళ్లింది. ఎంతసేపటికి సంపత్ బయటకు రాకపోవడంతో బయట కూర్చున్న అతడి కొడుకు లోపలికి వెళ్లి చూసేసరికి నురుగులు కక్కుతూ అచేతన స్థితిలో పడి ఉంది. దీంతో భయపడిన ఆయన చుట్టుపక్కల వారికి కుటుంబ సభ్యులకు సమాచారమందించాడు. వారు వచ్చి ఆసుపత్రికి తరలించినప్పటికీ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా అనుమానాస్పద కేసుగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గోదావరి ప్రాజెక్టులకు సమాధి

అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు.గోదావరిలో 380 టీఎంసీల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా సాధించామని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం ముఖ్యంగా నీళ్ల కోసమే వచ్చిందని గుర్తుచేసిన హరీశ్ రావు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ప్రాజెక్టులకు సంబంధించి ఒక్క అనుమతి కూడా తీసుకురాలేకపోయిందని దుయ్యబట్టారు. గతంలో 18 సార్లు జీఆర్ఎంబీ సమావేశాలు జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించినా,ఆనాడు తెలంగాణ ప్రభుత్వం వాటిని తిప్పికొట్టి అన్ని అనుమతులు సాధించిందన్నారు. కానీ నేడు చరిత్రలో తొలిసారిగా గతంలో అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను కూడా రద్దు చేసి, రివ్యూ చేయాలనే అంశాన్ని జీఆర్ఎంబీ అజెండాలో చేర్చడం శోచనీయమన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టులు, నీళ్లపై కనీస సోయి లేదని, ఇప్పటికైనా కళ్లు తెరిచి జీఆర్ఎంబీ అజెండాను మార్పించాలని, ప్రభుత్వం వద్ద చిత్తశుద్ధి ఉంటే ఆ సమావేశాన్ని తక్షణమే బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేకపోతోందని ప్రశ్నించారు. సమ్మక్క- సారక్క ప్రాజెక్టుకు హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చాక ప్రభుత్వం ఎందుకు వదులు కుంటుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈఖఖ స్టేజ్ 2కు సమ్మక్క సారక్క నీళ్లు అవసరమన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మించే విషయంలో ఏపీ సర్కార్‌తో తెలంగాణ సర్కార్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని హరీశ్ రావు ఆరోపించారు.జయశంకర్ సార్ తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పూర్తిగా త్యాగం చేశారని, కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని హరీశ్ రావు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడూ పాల్గొనని, కనీసం 'జై తెలంగాణ' అని అనని వ్యక్తి ఈరోజు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టుల నిర్మాణంలో తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. మొదట అజెండాలో లేదన్నారని, ఆ తర్వాత ఢిల్లీ మీటింగ్‌లో చేర్చారని, సమావేశానికి హాజరుకామని చెప్పి వెళ్లి సంతకాలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వం కోర్టులలో వేసిన పిటిషన్ల నిర్వహణ రాక అట్టర్ ఎ÷-లాప్ అయిందని, కనీసం రిట్ పిటిషన్ వేయడం కూడా ఈ ప్రభుత్వానికి రావడం లేదని ఎద్దేవా చేశారు.

## నన్ను ఎవరూ ఆపలేరు: రాహుల్ గాంధీ

'ఛాత్రోంకే గూంజ్' కార్యక్రమానికి అనుమతి రద్దు చేయడంపై రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తనను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయితే, తనను ఎవరూ ఆపలేరని, విద్యార్థుల సమస్యలపై తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలహాబాద్ విశ్వవిద్యాలయంలో ఫీజుల పెంపు, సీట్ల తగ్గింపుకు వ్యతిరేకంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్నారని రాహుల్ తెలిపారు. వారి సమస్యలను వినకుండా వారిపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు.యువత గొంతును అణచివేయడమే ప్రభుత్వ విధానమని, ప్రశ్నిస్తే లాఠీ దెబ్బలు, నిరసన చేస్తే కేసులు, మాట్లాడితే కఠిన చర్యలు తీసుకుంటున్నారని రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి తాను ప్రయాగ్‌రాజ్‌కు రావాలని నిర్ణయించుకున్నప్పటి నుంచి తన కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. విద్యార్థుల గొంతుకు ప్రభుత్వం భయపడుతోందని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా విద్యార్థులకు అండగా ఉంటానని రాహుల్ స్పష్టం చేశారు.

### టీవోటీ ట్రైనర్‌గా చిగురుమామిడి ప్రిన్సిపాల్

కరీంనగర్,ఆగస్ట్6 చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ శర్మకు టీవోటీ ట్రైనర్‌గా ఎంపికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ నూతన సిలబస్ అమల్లోకి వస్తున్న నేపథ్యంలో జూనియర్ లెక్చరర్లకు టీవోటీ (ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్) శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భౌతిక శాస్త్ర విభాగానికి టీవోటీ ట్రైనర్‌గా ప్రిన్సిపల్ శశిధర్ శర్మ ఎంపికయ్యారు. ఈ శిక్షణ అనంతరం జిల్లాలోని భౌతిక శాస్త్ర జూనియర్ లెక్చరర్లకు నూతన సిలబస్‌ను అనుగుణంగా ప్రథమ సంవత్సరం ప్రాక్టికల్స్ నిర్వహణ డిజిటల్ విద్యా విన్యాసం ద్వారా బోధన విధానాలు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠాలను బోధించే పద్ధతులపై శిక్షణ అందించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ఎంపిక కావడం పట్ల చిగురు మామిడి సర్పంచ్ ఆకవరం భవాని, కళాశాల అధ్యాపకులు, కరీంనగర్ జిల్లా అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

### సుందరగిరిలో రోడ్డు విస్తరణ పనులు

- హైకోర్టులో ఇళ్లు కోల్పోతున్న బాధితుల పిటిషన్
- స్టేటస్ కో విధించిన హైకోర్టు

కరీంనగర్,ఆగస్ట్6 చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న బాధిత కుటుంబాలు హైకోర్టును ఆశ్రయించాయి. దీంతో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. బాధిత కుటుంబాలు బైపాస్ నుండి రహదారిని ఏర్పాటు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా బాధిత కుటుంబాలకు యథాస్థితిని కొనసాగించాలని ఆదేశిస్తూ హైకోర్టు తాత్కాలిక ఉపశమనం కల్పించింది. తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులలో భాగంగా మొదటి విడతగా హుస్నాబాద్ నుండి సుందరగిరి వరకు ఇటీవల పనులు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా సుందరగిరిలో బాధితులు 11 మంది దాఖలు చేసిన రిట్ పిటిషన్ పై ఆగస్టు 4న విచారణ చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరపల్లి నంద 11 మందికి చెందిన ఆస్తులపై ప్రస్తుతం ఉన్న పరిస్థితి కొనసాగించాలని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పిటిషన్ దారులకు హైకోర్టు తాత్కాలిక ఊరట కల్పించింది. గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ కు ఎలాంటి అధికారాలు ఉన్నాయని, గ్రామ ప్రజలకు నోటీసులు జారీ చేశారని, అధికారులు చట్టపరమైన ప్రక్రియ అనుసరించకుండా అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా భవిష్యత్‌లో నాలుగు వరుసలు, ఆరు వరుసల రహదారి నిర్మాణం బైపాస్ ద్వారా రోడ్డు నిర్మిస్తే బాగుంటుందనే ఆలోచన లేకుండా నష్టపరిహారం చెల్లించకుండా రోడ్డు విస్తరణ పేరుతో ఆస్తులపై చర్యలు సిద్ధమవుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లినట్లు పిటిషన్ల తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు 11కు వాయిదా పడింది.

## 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులను అర్హులకు అందించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి స్వయంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ ప్రక్రియ మొదలవుతుంది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ పంపిణీ కార్యక్రమాలు సాగుతాయి. కార్యక్రమం సజావుగా సాగేందుకు ప్రతి నియోజకవర్గంలో పంపిణీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం ఆర్డీవోలకు అప్పగించింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ వేడుకలు జరగనున్నాయి. కార్డుల సేకరణకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదికల వద్ద మౌలిక వసతులు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ పూర్తయిన వెంటనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

## రోడ్డుప్రమాదంలో గ్యాంగ్‌స్టర్ అతీక్ కొడుకు దుర్మరణం

**వేగంగా కారు డివైడర్‌నుఢీకొనడంతో ప్రమాదం**

లక్నో,ఆగస్ట్6 ఉత్తర్‌ప్రదేశ్ గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ చిన్నకొడుకు అబన్ అహ్మద్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. జైల్లో ఉన్న తన సోదరుడిని కలిసేందుకు వెళ్తుండగా.. ఝూన్సీ ప్రాంతంలో హైవేపై అతడు ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ప్రమాద సమయంలో వాహనంలో అబన్ తో పాటు మరో నలుగురు వ్యక్తులు ఉన్నారు. ప్రమాద తీవ్రతకు కారు ముందుభాగం నుజ్జునుజ్జు య్యింది. అబన్‌తో పాటు మరో వ్యక్తి కూడా మృతి చెందారు. అతి వేగమే ఘటనకు కారణమని పోలీసులు ప్రాథమికంగా వెల్లడించారు. గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ అతీక్ అహ్మద్‌పై దోపిడీ, కిడ్నాప్, హత్య కేసులు ఉన్నాయి. బీఎస్పీ ఎమ్మెల్యే రాజుపాల్ హత్య కేసులో కీలక సాక్షి అయిన ఉమేశ్ పాల్‌ను హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఓ కేసులో జైల్లో ఉన్న అతీక్, అతడి సోదరుడిని 2023 ఏప్రిల్‌లో పోలీసులు వైద్య పరీక్షలకు తీసుకెళ్తుండగా.. ముగ్గురు దుండగులు వారిని కాల్చిచంపారు. కాగా.. పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ మూడో కుమారుడు అసద్ పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఇక, అతీక్ మరో ఇద్దరు కుమారులు మహమ్మద్ ఉమర్, మహమ్మద్ అలీ ఇతర కేసుల్లో జైల్లో ఉన్నారు. ఉమేశ్ పాల్ హత్య కుట్రలో సంబంధం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న అతీక్ భార్య పర్వీన్ పరారీలో ఉంది. ఇప్పుడు అబన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఒకప్పుడు ఈ గ్యాంగ్‌స్టర్ కుటుంబం తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని పలు ప్రాంతాలను నియంత్రించింది.

### పదవుల భర్తీలో కాంగ్రెస్ తీరు సరిగా లేదు

**పెదవి విరిచిన ఎమ్మెల్సీ కోదండరామ్**

హైదరాబాద్,ఆగస్ట్6: పదవుల భర్తీపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి సరిగా లేదని ఎమ్మెల్సీ కోదండరాం పెదవి విరిచారు. పదవుల భర్తీ ఆలస్యం చేయడం వల్ల కలిగే ప్రయోజనం లేదన్నారు. గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగుల అంశంలో బీఆర్ఎస్ హయాంలో కంటే ఈ ప్రభుత్వంలో స్పందన బాగుందని రేవంత్ రెడ్డి సర్కారును ప్రశంసించారు. ప్రభుత్వంలో తమ భాగస్వామ్యంపై సంప్రదింపులు చేస్తున్నామని వివరించారు. మాకు ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్లు ఇస్తామన్నారని గుర్తు చేశారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ అంశంపై చర్చిస్తున్నామని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై ప్రభుత్వంతో చర్చిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ వైఖరితో ఈ ప్రభుత్వంపై ఆర్థిక భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జాతిపిత జయశంకర్ సర్ అని విద్యార్థులే ప్రకటించుకున్నారని ఎమ్మెల్సీ కోదండరాం వివరించారు.

## గోపాలపురం పాఠశాలకు రూ.25లక్షలు మంజూరు

**ముఖ్యమంత్రి ఆదేశాలతో పాఠశాలను సందర్శించిన కలెక్టర్**

**ఉపాధ్యాయినితో మాట్లాడిన సీఎం ప్రిన్సిపల్‌సెక్రటరీ శ్రీధర్**

హైదరాబాద్,ఆగస్ట్6 గోపాలపురం ప్రాథమిక పాఠశాలలోగదుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 25లక్షలు మంజూరు చేసింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంగోపాలపురం ప్రభుత్వ ప్రాథమికపాఠశాలలోగదులు శిథిలమైన తీరుపై పత్రికలో ప్రచురితమైన కథనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే పాఠశాలను సందర్శించి, వసతులకల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ దివాకరను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రిన్సిపల్‌సెక్రటరీ ఎన్.శ్రీధర్ ఉపాధ్యాయిని ఇందిరతో మాట్లాడారు. పాఠశాలలోపరిస్థితులను గురించి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆదేశాలతోకలెక్టర్ దివాకర గురువారం పాఠశాలను సందర్శించారు. పాఠశాల అభివృద్ధిపై చొరవ చూపిన ఉపాధ్యాయిని నిమ్మతోట ఇందిరను అభినందించారు. పాఠశాలలో గదుల నిర్మాణానికి రూ.25లక్షలు విడుదల చేస్తున్నట్లు ఆమెకు తెలియజేశారు. ఆ వెంటనే నిధులు మంజూరు చేశారు.

### తల్లి పాలే బిడ్డకు శ్రీరామ రక్ష

రామగుండం నగర పాలక మేయర్ మహంకాళి స్వామి

రామగుండం,ఆగస్ట్6: తల్లి పాలే బిడ్డకు శ్రీరామ రక్ష అని రామగుండం నగర పాలక మేయర్ మహంకాళి స్వామి అన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని నాలుగో డివిజన్‌లో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో అలేఖ్య పటేల్ ఆధ్వర్యంలో 4,5,6,7 డివిజన్ల అంగన్వాడీ కేంద్రాల తల్లిపాల వారోత్సవాలను ఒకే వేదికపై నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమనీ, తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని అన్నారు.

## సంక్షేమ, గురుకుల వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలి: ఏఐఎస్ఎఫ్




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట "నిరసన నిద్ర" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, జిల్లా అధ్యక్షుడు ఆర్నకొండ సాయి ఆజాద్ మాట్లాడుతూ జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, ఆహార విషబాధ ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వసతి గృహాల్లో వార్డెన్లు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రామగిరి రాజ్‌కుమార్, ఆర్నకొండ ఆదిత్య, వెంకటేశ్వర్లు, తడిగొప్పుల సాయి, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనరేట్ పోలీస్ కార్యాలయంలో ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు

- తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్: సీపీ అంబర్ కిషోర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా రామగుండము పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది ప్రొ. జయశంకర్ సార్ చిత్రపటం వద్ద పూలను వుంచి తమ నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..... సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు 1969 తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమం లో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్ , ఏఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్,రమేష్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ భేటీ

- పవర్ ప్లాంట్, ఈఎస్ఐ ఆస్పత్రి, ఆర్ఓబీల నిర్మాణంపై చర్చ



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును హైదరాబాద్ లోని ఆయన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ప్రతిపాదిత 1ఐ800 మెగావాట్ల విద్యుత్ కేంద్రం నిర్మాణం, ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు, రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరై పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన శాఖల మధ్య సమన్వయం కల్పించి, ప్రతిపాదనలు వేగంగా ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశాలను సానుకూలంగా పరిశీలిస్తామని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి అభివృద్ధి పనులు వేగవంతం అయ్యేలా అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# తల్లి పాలే శిశువుకు సంపూర్ణ ఆరోగ్యానికి తొలి అడుగు





- నగర మేయర్ మహంకాళి స్వామి

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్ స్వాగత్ ఫంక్షన్ హాల్‌లో సీడీపీఓ అలేఖ్య ఆధ్వర్యంలో 4,5,6,7 డివిజన్‌ల అంగన్వాడీ కేంద్రాల తల్లి పాల వారోత్సవాల సందర్భంగా అక్షరాభ్యాసం, అన్నప్రాశన, శ్రీమంతం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ,లి పుట్టిన బిడ్డకు తల్లి పాలు అమృతంతో సమానమని, తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లి పాలు మాత్రమే ఇవ్వడం ద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని అన్నారు. గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లి పాల ప్రాధాన్యంపై సమాజంలో మరింత అవగాహన పెంపొందించాలని పిలుపునిచ్చారు. తల్లి పాల వారోత్సవాల నిర్వహణ ద్వారా తల్లుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, అక్షరాభ్యాసం, అన్నప్రాశన, శ్రీమంతం వంటి సంప్రదాయ కార్యక్రమాలను ఒకే వేదికపై నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అంగన్వాడీ సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని, పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి కుటుంబం తల్లి పాల ప్రాముఖ్యతను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో4 వ డివిజన్ కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజు,7వ డివిజన్ కార్పొరేటర్ వేగొళపు రమాదేవి , 5వ డివిజన్ కార్పోరేటర్ సత్యప్రసాద్, పలువురు కార్పోరేటర్లు, సూపర్వేజర్ జామున, ఇంచార్జ్ అనిల్, అంగన్వాడీ సిబ్బంది, బి మంజుల, బి శ్రీవాణి, ఎస్ రజిత, కే అరుణ, బి రాజలక్ష్మి, బి సరోజ, కే నర్మద, కే స్వరూప, ఆశ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ఓ వి రమేష్ బాబు కి వినతి
- బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని గోదావరి నదిపై నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు లికందుల సంధ్యారాణిలి హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ లిఓ వి రమేష్ బాబులి కి సంబంధిత కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రానికి అత్యంత కీలకమైన ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు అందుతున్నప్పటికీ, ప్రాజెక్టు వద్ద కనీస సౌకర్యాలు లేకపోవడం విచారకరమన్నారు. భారీ జలాశయాన్ని సందర్శించేందుకు ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తున్నప్పటికీ, వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో ప్రాజెక్టు వద్ద విధులు నిర్వహించే సిబ్బంది కూడా విద్యుత్ దీపాల లేమితో ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. అంతేకాకుండా ప్రాజెక్టు ప్రాంతంలో మంచినీటి సౌకర్యం లేకపోవడం వల్ల నీటి మధ్యలో ఉన్నప్పటికీ తాగునీరు దొరకని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుకు వెళ్లే ప్రధాన రహదారి సరిగా లేకపోవడంతో ఎల్లంపల్లి, ముర్మూర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీల వీధుల గుండా మట్టి రహదారిలో ప్రయాణించాల్సి వస్తోందన్నారు. ప్రాజెక్టు వరకు మెరుగైన ప్రధాన రహదారిని నిర్మిస్తే ఏడాది పొడవునా పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చి ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ప్రాజెక్టు స్పిల్‌వే, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి అలంకరణ చేస్తే గేట్లు ఎత్తిన సమయంలో ప్రాజెక్టు మరింత ఆకర్షణీయంగా కనిపిస్తుందని తెలిపారు. రాష్ట్రానికి ప్రధాన నీటి వనరైన ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద ప్రధాన రహదారి, వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం, విద్యుత్ అలంకరణ వంటి మౌలిక వసతులను తక్షణమే కల్పించాలని ఇంజనీరింగ్ ఇన్ చీఫ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల అధ్యక్షులు బోడుకుంటి సుభాష్, పాలకుర్తి మండల అధ్యక్షులు మెరుగు నరేష్ గౌడ్ జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య మరియు జక్కుల పద్మ, యేసు లత,సిలారపు కళ్యాణ్,తరుణ్, నాగరాజు, సంతోష్, అరవింద్, తిరుపతి, బాలు తదితరులు పాల్గొన్నారు.

# శిశు ఆరోగ్యానికి తల్లిపాలే శ్రీరామరక్ష





- సోమనపల్లిలో ఘనంగా 'తల్లి పాల వారోత్సవాలు'

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంతర్గాశీ మండలం సోమన పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం "తల్లి పాల వారోత్సవాలు" కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. నవజాత శిశువుల సమగ్ర వికాసానికి, ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లి పాల విశిష్టత ఎంతగానో తోడ్పడుతుందని ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు.

?ఈ కార్యక్రమానికి పోషణ్ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ (డి సి) అనిల్ కుమార్, డీహెచ్ ఈడబ్ల్యూ- డి ఎం సి డాక్టర్ అరుణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిడ్డ జన్మించిన మొదటి గంటలోనే ఇచ్చే జున్ను పాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచే దివ్యౌషధమని తెలిపారు. మొదటి ఆరు నెలల పాటు పసిపాపలకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించడం వల్ల భవిష్యత్తులో వచ్చే అనేక రకాల పోషకాహార లోపాలు, అనారోగ్య సమస్యల నుండి కాపాడుకోవచ్చని తల్లులకు అవగాహన కల్పించారు.

?ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ గుంట బాపు,మండల ఉప సర్పంచ్ల ఫోరమ్ ఉపాధ్యక్షుడు ఏర్రోజు సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి కిషోర్, స్థానిక వార్డు సభ్యులు, ఏఎన్ఎమ్ పి. లలిత, ఆశా కార్యకర్త ఎన్. రత్నకుమారి, అంగన్‌వాడీ టీచర్, ఆయా పాల్గొన్నారు. అలాగే గ్రామానికి చెందిన సున్నా నుండి 5 సంవత్సరాల పిల్లల తల్లులైన టి. మౌనిక, టి. మానస, టి. నర్మద, టి. సమత, జి. రమ్య, ఎ. మౌనిక, ఎం. మౌనిక, ఎ. అమల, ఎస్. లక్ష్మితో పాటు పలువురు తల్లులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ పేదల రాజ్యాధికార సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొట్టే పుష్పరాజ్ నియామకం

హనుమకొండ/ధర్మసాగర్/ఆగస్టు 6 /అక్షరం న్యూస్:



తెలంగాణ పేదల రాజ్యాధికార సమితి (టీపీఆర్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన విలేఖరి కొట్టే పుష్పరాజ్‌ను నియమించినట్లు టీపీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు సింగారం ప్రేమ్‌కుమార్ తెలిపారు. పేదల సంక్షేమం, సామాజిక అభ్యున్నతి కోసం కొట్టే పుష్పరాజ్ చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు డ్రాప్‌అవుట్ కాకుండా వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు, విద్య పట్ల అవగాహన కల్పించేందుకు పుష్పరాజ్ విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా కొట్టే పుష్పరాజ్ మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిని అప్పగించిన టీపీఆర్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సింగారం ప్రేమ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లోటి రాజ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రావు, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి: జిల్లా ఎస్పీ నరసింహ




సూర్యాపేట టౌన్ , ఆగస్టు 6 అక్షరం న్యూస్

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తిప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని గురువారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు ఉద్యమానికి సిద్ధాంతపరమైన దిశానిర్దేశం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ మగ్దుం అలీ, ఆర్ఐ జానయ్య, ఆర్ఎస్ఐలు సురేష్, రాజశేఖర్, సాయిరాం, అన్వర్, అశోక్, సీసీ సందీప్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి...



సూర్యాపేట /నేరేడుచర్ల,/ఆగస్టు 6అక్షరం న్యూస్

నేరేడుచర్ల మున్సిపాలిటీలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని పట్టణ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ కార్మికులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ కొణతం వెంకట్ రెడ్డి, మాజీ హైస్కూల్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీ చెన్నబోయిన నాగరాజు, కౌన్సిలర్లు లక్ష్మీ యాదవ్, జ్యోతి, ఇబ్రహీం, మురళి, టోకలేటి లక్ష్మయ్య, అలక కృష్ణారెడ్డి, ఫిక్ ఖాదర్ ఖాన్, ప్రేమతి హేక్ ముగలబ్బి, కార్మికులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## విద్యుత్ ప్రమాదాల నివారించడానికి వేలాడుతున్న కరెంటు తీగలను సరిచేయండి





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

విద్యుత్ ప్రమాదాలు నివారించడానికి వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే సరి చేయాలని ఎన్ పి డి సి ఎల్ అధికారులకు రామగుండం నగర మేయర్ ఆదేశాలు జారీ చేశారు . వార్డు సందర్శనలో భాగంగా గురువారం ఏడవ డివిజన్ పరిధిలోని జి. ఎశీ కాలనీ లో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ జె, అరుణ్ శ్రీ స్థానిక కార్పొరేటర్ వెగోలపు రమా దేవి శ్రీనివాస్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ తో పాటు కాలనీ వాసులు చేతికి అందేశీత దూరంలోనే విద్యుత్ తీగలు ఉండడం వలన వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని దృష్టికి తీసుకువచ్చారు. వెశీటనే మేయర్ సంబందిత ట్రాన్స్ కో ఎ ఇ కి ఫోన్ చేసి సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కారం కావాలని ఆదేశించారు. అవసరమైన పక్షంలో నగర పాలక సంస్థ వీధి దీపాల నిర్వహణ సిబ్బంది కూడా సహకరిస్తారని అన్నారు. గత మూడు నెలలుగా ముందస్తు ప్రణాళికతో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రదాన కాలువలలో నగర పాలక సంస్థ ద్వారా పూడిక తొలగించడంతో భారీ వర్షాలు కురిసినప్పటికీ వరద ముంపు తప్పిశీదని అన్నారు. వర్షాకాలానికి కంటే ముందే అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేసినప్పటికీ సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ కంపనీలు పట్టించుకోకపోవడంతో వారి నిర్లక్ష్యం కారణంగా వాటిని ఆనుకొని ఉన్న 2 ఎ మోరీ , వీర్లపల్లి , రామగుండం ప్రాంతాలు జలమయమయ్యాయని అన్నారు. ఎం ఎల్ ఎ సహకారంతో నిధులు తీసుకువచ్చి అన్ని ప్రాంతాల్లోనూ వరద నీటి కాలువల నిర్మాణం చేపట్టి రామగుండం నగరంలో భవిష్యత్తులో ఎలాంటి వరద ముప్పు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఏడవ డివిజన్ లో కాలువలు , రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నాయని అన్నారు. కాలువల్లో యంత్రాల సహాయంతో పూడిక పనులు నిర్వహిస్తున్నామని త్వరలోనే అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ వార్డు సందర్శనలో దృష్టికి వచ్చిన సమస్యలన్నీ నమోదు చేసుకొని పరిష్కరించడం జరుగుతున్నదని అన్నారు. ఏడవ డివిజన్ లో ప్రదానమైన కాలువలు , రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ సంపత్ కుమార్ , ఇ ఇ శాంతి స్వరూప్ , టి పి ఎస్ నవీన్ , ఎ ఇ లు అన్వేష్ ,మనోజ్ , నరేష్ , సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కోసం జీవితాన్ని ధారపోసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయ శంకర్ అని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు . ఆచార్య జయ శంకర్ జయంతి పురస్కరించుకొని గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ జె. అరుణ శ్రీ తో కలిసి ఆయన ఛాయాచిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రా పాలకులకు వ్యతిరేకంగా నీళ్ళు , నిధులు , నియామకాల కోసం పోరాటం చేస్తూ ఎందరో ఉద్యమ కారులను తయారు చేసి రాష్ట్రం సిద్దించడానికి ఆయన కారకులయ్యారని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఆయన తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మన మధ్య లేకపోవడం పెద్ద లోటు అని ఆయన అన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ఆయనకు మనం అర్పించే ఘనమైన నివాళి అని అన్నారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముస్తఫా , గట్ల రమేష్ , శంకర్ నాయక్ ,

ధూళికట్ట సతీష్ , లతో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ మెప్మా సి ఓ లు , నగర పాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాలువ పనుల పేరుతో పేదలను నిరాశ్రయులను చేయొద్దు...





సూర్యాపేట /నేరేడుచర్ల, ఆగస్టు 6అక్షరం న్యూస్

ఆర్--3 కాలువ ఆధునికీకరణ పనుల పేరుతో జాతీయ రహదారి వెంట దశాబ్దాలుగా నివసిస్తున్న సుమారు 300 కుటుంబాల ఇళ్లు, వ్యాపార దుకాణాలను తొలగించవద్దని ఆర్--3 కాలువ బాధితుల సంఘం, అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో అఖిలపక్ష నాయకుడు దొండపాటి అప్పిరెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి పనుల పేరుతో ప్రజలను నిరాశ్రయులను చేయడం సమంజసం కాదన్నారు. 2022లో కాలువ పక్కన ఉన్న ఇళ్ల తొలగింపును అడ్డుకున్నామని, ఇప్పుడు కూడా బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బాధితులు మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, తహసీల్దార్ సురిగి సైదులు గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ధూళిపాళ ధనుంజయ నాయుడు, కొనతం నాగిరెడ్డి, అరిబండి సురేష్ బాబు, కరీముల్లా హుస్సేన్‌తో పాటు పలువురు నాయకులు, బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.





## జయశంకర్ ఆశయాలు విద్యార్థులకు స్ఫూర్తి

- ప్రధానోపాధ్యాయులు బట్టు మధు...



సూర్యాపేట /నేరేడుచర్ల, ఆగస్టు 6అక్షరం న్యూస్

తెలంగాణ జాతిపిత, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

92వ జయంతిని పురస్కరించుకుని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్లలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆధ్వర్యంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి జయశంకర్ సార్ అందించిన సిద్ధాంతపరమైన దిశానిర్దేశం, త్యాగమయ సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని విద్యతో పాటు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు జయశంకర్ సార్ సేవలను స్మరించుకుంటూ ప్రసంగించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ గారి 92వ జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -06(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతిని బందనకల్ గ్రామ సర్పంచ్ ముస్తాబాద్ మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చిగురు నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ తెలంగాణ కోసం చేసిన త్యాగాలను, "నీళ్లు, నిధులు, నియామకాలు" నినాదాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవ్య, జీ పి ఓ రాజు,వార్డు సభ్యులు చింతల శరత్, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల ప్రశాంత్, బీ ఆర్ ఎస్ నాయకులు మోట్ల వెంకటేష్, చందు, మధు, పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.

## వరి విత్తనాలు అందుబాటులో ఉంచాలి..

- వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -06(అక్షరం న్యూస్ )

రైతులకు అవసరమైన వరి విత్తనాలను ఫెర్టిలైజర్ దుకాణాల్లో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ముస్తాబాద్ మండల వ్యవసాయ అధికారికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వరి విత్తనాలు అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలతో రైతులు వరి సాగుకు సిద్ధమవుతున్న సమయంలో ఫెర్టిలైజర్ షాపుల్లో విత్తనాలు లభించకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వ్యవసాయ అధికారుల ఒత్తిడితో ఫెర్టిలైజర్ దుకాణాల్లో ఉన్న వరి విత్తనాలను తిరిగి కంపెనీలకు పంపించారని,రైతులకు వరి, పత్తి పంటలు వేయకుండా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు .రైతులను కందులు, పెసర్లు, బబ్బెర్ల వంటి ప్రత్యామ్నాయ పంటలకే పరిమితం చేయాలని చూస్తున్నారని , రైతు వ్యతిరేక విధానాలను ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. రైతులకు వెంటనే వరి విత్తనాలు అందుబాటులో ఉంచాలని, లేనిపక్షంలో రైతుల తరఫున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు రాచమడుగు సంతోష్ రావు, గూడూరి భరత్, రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, యూత్ పట్టణ అధ్యక్షుడు మిరుదొడ్డి యాదగిరి, సుంచు గణేష్, వెంకటేష్, రైతులు రేసు కిషన్, నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు

## జయశంకర్ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలి...



సూర్యాపేట /నేరేడుచర్ల, ఆగస్టు 6అక్షరం న్యూస్

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధనకు యువత ముందుండి కృషి చేయాలని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. నీరజ అన్నారు. గురువారం కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన జయశంకర్ సార్ జయంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం జయశంకర్ సార్ జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన అందించిన సిద్ధాంతపరమైన దిశానిర్దేశం చిరస్మరణీయమని కొనియాడారు. యువత సమాజాభివృద్ధిలో భాగస్వాములై బాధ్యతతో ముందుకు సాగితేనే జయశంకర్ సార్ ఆశయాలు సాకారమవుతాయని అన్నారు.ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి వనపర్తి శ్రీనివాసులు మాట్లాడుతూ, జయశంకర్ సార్ చూపిన సేవా భావం, నిబద్ధతను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, వెంకన్న, శ్రీనివాసులు, నరేందర్, ప్రసాద్, అంజయ్య, వీరు, వెన్నెల, అపర్ణ, వీరేష్, సిబ్బంది అన్వేష్, వెంకన్న, దుర్గయ్య, ఖాన్, బేగం, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత విద్యా సామగ్రి పంపిణీ...





- నీట్‌లో ప్రభుత్వ కళాశాల విద్యార్థిని విజయం స్ఫూర్తిదాయకం: జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సులోచన రాణి

సూర్యాపేట, టౌన్ ఆగస్ట్ 6(అక్షరం న్యూస్ )

సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, షూస్ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సులోచన రాణి విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ఇటీవల నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ బోధన, ప్రత్యేక కోచింగ్, ఇతర ఎన్నో ఉచిత సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాల యాదయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు గతంలో ఎన్నడూ లేనివిధంగా మెరుగుపడ్డాయని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ అధ్యాపకుల వమార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుంటే పోటీ పరీక్షల్లో విజయాలు సాధించడం సులభమని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు.కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు, షూస్ పంపిణీ చేయడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు, కృతజ్ఞతలు తెలిపారు.







## పోతుగల్ గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -06(అక్షరం న్యూస్ )

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గురువారం, ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ ముఖ్య అతిధులు గా హాజరై యారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, బిడ్డ జన్మించిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు పసికందులకు మొదటి టీకా వంటివని, బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లిపాలు అమృతంలా పనిచేస్తాయని తెలిపారు. ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అపోహలను పక్కనబెట్టి ప్రతి మాతృమూర్తి బిడ్డ ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందజేసే పౌష్టికాహారం (గుడ్లు, పాలు, పప్పుధాన్యాలు, బాల అమృతం) ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గీత, భాగ్య, గంగాలక్ష్మి , ఏ ఎన్ ఎం రేఖ, ఆయాలు, ఆశా వర్కర్లు కల్పన, గ్రామ మాతృమూర్తులు (తల్లులు), గర్భిణులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయ శంకర్ జయంతి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -06(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రం లోని ముస్తాబాద్ మండల స్వర్ణ కార సంఘము ఆధ్వర్యంలో స్థానిక వీర బ్రాహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద మండల అధ్యక్షులు చింతోజు బాలయ్య ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్త పల్లి జయ శంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వర్ణ కారుల తో కలసి ప్రొపెసర్ జయ శంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆజన్మాంతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ చూపిన మార్గం, సిద్ధాంతాల వల్లనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని అన్నారు ఆచార్య జయశంకర్ జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు ఈ కార్యక్రమంలోచింతోజు బాలయ్య చింతోజు శ్రీనివాస్ తుమ్మనపల్లి సతీష్ రవి సంతోష్ అమర్ సత్యం వెంకటేశం బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -06(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలంలోని చీకోడ్ గ్రామం లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడీల ఆధ్వర్యంలో గురువారం వేడుకలను నిర్వహించారు. . ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను తల్లులకు తెలియజేశారు. పుట్టిన పిల్లలకు డబ్బా పాలను కాకుండా తల్లిపాలనే తాగించడం వల్ల ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారుబిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలనే తాగించాలని సూచించారు. గర్భిణిలకు శ్రీమంతాలను జరిపారు. చిన్నారి పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారుఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఏ ఎన్ ఎం,ఆశా వర్కర్లు గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## కోర్టు ఉద్యోగాలు సాధించిన ముగ్గురికి బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సన్మానం, అభినందనలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -06(అక్షరం న్యూస్ )

రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ పొందిన ముగ్గురు అభ్యర్థులు ఇటీవల విడుదలైన కోర్టు ఉద్యోగాల ఫలితాల్లో విజయం సాధించిన . కొత్తకొండ కావ్యశ్రీ, లింగంపల్లి మానస, గసికంటి ప్రత్యూషలను బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి మాట్లాడుతూ, విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఉద్యోగంతోనే ఆగిపోకుండా మరింత ఉన్నత ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలని సూచించారు.అలాగే జిల్లాలోని నిరుద్యోగ యువత బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, బ్యాంకింగ్, ఆర్ఆర్బీ, ఎస్ఎస్-సీ, పోలీస్ ఉద్యోగాలకు సంబంధించిన 125 రోజుల ఉచిత ఫౌండేషన్ కోర్సు, హైదరాబాద్‌లో అందిస్తున్న ఉచిత సివిల్స్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ హరీష్‌తో పాటు సురేష్, కిరణ్మయి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## తుడుందెబ్బ ఆవిర్భావం నేటికి 30 ఏళ్లు ఆవిష్కరణ దినోత్సవ ఘనంగా




భ(ధా(ది కోత్తగూడెం జిల్లా/ గుండాల/ ఆగష్టు 6(అక్షరం న్యూస్ ) గుండాలమండలంలోనితుడుందెబ్బ ఆవిర్భవించి నేటికి 30 సంవత్సరాలు కావస్తున్న సందర్భంలో గ్రామ గ్రామాన తుడుందెబ్బ నాయకులు జెండాలు ఆవిష్కరణ చేశారు ముఖ్యంగా శెట్టిపల్లి లో జెండా ఆవిష్కరణ చేసి కోమరం భీం కు పూల మాల వేయడం జరిగింది. జిల్లా నాయకులు కల్తీ మల్లయ్య అధ్యక్షతన జెండా ఆవిష్కరణ గ్రామ పటేల్ మండల సహాయ కార్యదర్శి ఇర్ప రాజేంద్ర ప్రసాద్ ఎగుర వేశారు. మండల ఉపాధ్యక్షుడు ఇర్ప కృష్ణ మాట్లాడారు అనంతరం రేగులగుడెం, శంభునిగూడెం, వెన్నెల బైలు గ్రామాలలో జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ దొర పటేళ్లు మరియు ఆదివాసి యువకులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -06(అక్షరం న్యూస్ )

ఆగస్టు 1 నుండి 7 వరకు జరిగే ఈ వారోత్సవాలలో భాగంగా చీకోడ్ గ్రామం లో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు గురువారంఅంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు అంగన్‌వాడీ టీచర్ పర్యవేక్షణ లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ పరిధిలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ .తల్లిపాలు నవజాత శిశు వులకు ప్రకృతి ప్రసాదించిన అమృతం లాంటివని పేర్కొన్నారు. పుట్టిన గంట లోపే బిడ్డకు అందించే ముర్రుపాలు (కలస్ట్రమ్ ) శిశువుకు తొలి టీకాగా పనిచేసి. భవిష్యత్తులో పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ గ్రామ ప్రజలు గర్భిణీలు బాలింతలు, ఏ ఎన్ ఎం, ఆశా లు పాల్గొన్నారు

## రిటైర్డ్ రైల్వే ఉద్యోగి ఆత్మహత్య



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) ఆగస్టు 06: భార్యతో గొడవపడి క్షణికావేశంలో గడ్డి మందు తాగి రిటైర్డ్ రైల్వే ఉద్యోగి గట్టుపల్లి యాదగిరి(70) ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి గట్టుపల్లి యాదగిరి మద్యానికి బానిసగా మారి మద్యం సేవిం చడానికి డబ్బులు కావాలని భార్య కనకలక్ష్మితో బుధవారం సాయంత్రం గొడవపడ్డాడు. భార్య డబ్బులు ఇవ్వకపోవడంతో క్షణికావేశంలో గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు 108లో జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపా రు

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 06: కేంద్రంలోని బీజేపి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. మండలంలోని కుర్చపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన సీపీఎం వ ముఖ్య కార్యకర్తల సమావేశానికి పులిగిల్ల రాజు అధ్యక్షత వహించగా, రాపర్తి రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేం ద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుం దన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజల సమస్యల పరిష్కారం కోసం దేశ వ్యప్తంగా ఈ నెల 10న నిర్వహిస్తున్న జైల్ భరో కార్యక్రమంలో సీపీఎం శ్రేణులు, సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు, మహిళలు,యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, కాసాని పుల్లయ్య, మంచాల మల్లేష్, కాసాని వెంకటయ్య. తోకల ఉప్పలయ్య, తోటకూరి అనిల్, పార్నంది సాకేత్, పులిగిల్ల రవి, బైకాని యాకయ్య. కమలాకర్, శ్యాంసుందర్, రవికుమార్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సహారా డబ్బులు చెల్లించాలంటూ ఢిల్లీలో బాధితుల ధర్నా





- **మూడో రోజుకు చేరిన ఆందోళన..సహారా డిపాజిట్లు రిఫండ్ కు ఎంపీ ఈటలకు వినతిపత్రం.**

హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/ ఆగస్టు 06/అక్షరం న్యూస్:-

సహారా ఇండియాలో డిపాజిట్ చేసిన తమ సొమ్మును వెంటనే తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలానికి చెందిన సహారా బాధితులు కార్యకర్తలు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద చేపట్టిన నిరసన ధర్నా గురువారానికి మూడో రోజుకు చేరింది. మా డబ్బులు మాకు ఇవ్వాలి అంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బాధితులు ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపాజిట్ చేసి ఎన్నో సంవత్సరాలు గడిచినా తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలాది మంది డిపాజిటర్ల కష్టార్జిత సొమ్ము తిరిగి చెల్లించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో భాగంగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఢిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహారా మేనేజర్ గడల కుమార్, మంద మహేందర్, చిత్రాల మహేష్‌తో పాటు మండలానికి చెందిన పలువురు బాధితులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముల్కనూర్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు





- ఆరు నెలలు తల్లిపాలే
- శిశువుకు ఉత్తమ ఆహారం.
- స్థానిక సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ ఆగస్టు 06/అక్షరం న్యూస్:-

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిమండలంలోని ముల్కనూర్ అంగన్వాడి 6వ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి బిడ్డ ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. పుట్టినప్పటి నుంచి తొలి ఆరు నెలల వరకు చిన్నారులకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని సూచించారు. తల్లిపాలతో చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని తల్లులు పోషకాహారంపై అవగాహన పెంచుకుని అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లి, బిడ్డ క్షేమం కోసం వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, గోరింటాకు వేడుకలు నిర్వహించి యూనిఫాంలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి, సీడీపీవో స్వరూపరాణి, సూపర్వైజర్ పారిజాత, వార్డు సభ్యుడు సుంచు చంద్రమౌళి, నాయకుడు నరేందర్ గౌడ్, వైద్యశాఖ సూపర్వైజర్ రత్నప్రభ, ఉపాధ్యాయురాలు సుధారాణి, ఏఎన్ఎం కళ, అంగన్వాడి టీచర్లు రజిత, లలిత, శోభ, రాధిక, రాధ, సరోజన, రమాదేవి, నిర్మల, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు సంపూర్ణ రక్షణ

- **ఆరు నెలలు తల్లిపాలే ఉత్తమ ఆహారం.డాక్టర్ రూబీనా.**



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ ఆగస్టు 06/అక్షరం న్యూస్:-

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రూబీనా మాట్లాడుతూ పుట్టిన వెంటనే మొదటి గంటలో శిశు వుకు ముర్రుపాలు (కొలస్ట్రం) ఇవ్వడం అత్యంత ముఖ్యమని అవే శిశు వుకు తొలి టీకా వంటివని తెలిపారు. పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఈ సమయంలో తేనె నీరు వంటి ఇతర పదార్థాలు ఇవ్వకూడదని సూచించారు.

తల్లిపాలు తాగే పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉండి శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారని వివరించారు. రెండేళ్ల వయస్సు వరకు పరిపూరక ఆహారంతో పాటు తల్లిపాలను కొనసాగించడం వల్ల డయేరియా న్యుమోనియా వంటి వ్యాధుల సమయంలో కూడా శిశువుకు రక్షణ లభించి. డీహైడ్రేషన్ బారిన పడకుండా సహాయపడుతుందని చెప్పారు.

కార్యక్రమంలో రత్నగిరి సర్పంచ్ తిరుమల, సూపర్వైజర్ వాణి, ఏఎన్ఎం రఫత్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలు.. గద్దర్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం..

- **ప్రజా సంఘాల నాయకులు.**



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ ఆగస్టు 06/అక్షరం న్యూస్:-

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 77వ జయంతి ప్రజా యుద్ధనౌక గద్దర్ మూడవ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ముందుగా ముల్కనూరు ప్రజా గ్రంథాలయం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని మేధస్సును అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణకు జరిగిన అన్యాయాలను దేశవ్యాప్తంగా చాటి చెబుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా నిరంతరం ఉద్యమించారని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటికీ ఆయన ఆకాంక్షించిన సామాజిక న్యాయం సమాన అభివృద్ధి నిరుద్యోగులకు ఉపాధి పేదలకు సంక్షేమం పూర్తిస్థాయిలో అమలు కావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రజా గాయకుడు గద్దర్ తన పాటలను ప్రజా చైతన్యానికి ఆయుధాలుగా మలుచుకుని పేదలు దళితులు బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమ యోధుడని కొనియాడారు. జయశంకర్ సిద్ధాంతాలు గద్దర్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకాలని సమాజంలో అసమానతలు అన్యాయాలపై పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి, మండల జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, కవ్వం లక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊస కోయిల ప్రకాష్, రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఆదరి రవీందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్, ప్రజాసంఘాల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నేడు ఘనంగా తిరుపతి గౌడ్ జన్మదిన వేడుకలు

కరీంనగర్/శంకరపట్నం/ ఆగస్టు 6 (అక్షరం న్యూస్)
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ జన్మదిన వేడుకలను ఈనెల 7న శంకరపట్నం మండల కేంద్రంలో నిర్వహించుటకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ముమ్మరంగా ఏర్పాట్లు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు.రాజకీయ రంగంలో తిరుపతి గౌడ్ కు ప్రత్యేకత ఉంది..కాచాపూర్ మాజీ సర్పంచి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ మొదటి నుండి వ్యవసాయ రంగంపై ఆధారపడి.వ్యాపార రంగంలో ఆయనకు ప్రత్యేకత సంతరించుకుంది. అంచలంచెలుగా రాజకీయ రంగంలో తిరుగులేని నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని యువత కు అండగా ఉండే అలవాటు ఉంది.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగం చైర్మన్. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అనుచరుగా తిరుపతి గౌడు కు గుర్తింపు ఉంది. నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి పార్టీ పటిష్టకు కీలక పాత్ర పోషించడమే కాకుండా యువతకు అండగా ఉంటూ రాజకీయ రంగంలో తిరుగులేని నాయకునిగా ఎదిగారు. తిరుపతి గౌడ్ జన్మదిన



వేడుకలను అభిమానులు ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున నిర్వహించుటకు రంగం సిద్ధం చేయుటలో నిమగ్నమైనారు. .అదేవిధంగా జన్మదిన వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడి సత్యం,జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు.ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు హాజరయ్యే విధంగా కసరత్తు నిర్వహిస్తున్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు రంగం సిద్ధం చేసి శ్రమిస్తున్నారు.జన్మదిన వేడుకల్లో అర్చకులు,క్రైస్తవ మత పెద్దలు,ముస్లిం మత పెద్దలు హాజరై తిరుపతి గౌడ్ జన్మదిన.వేడుకల్లో ప్రార్థనలు నిర్వహించి.ఆశీర్వదించే విధంగా ముఖ్య నాయకులు ఏర్పాట్లుకు కీలక పాత్ర పోషిస్తున్నారు. .. అంతేకాకుండా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించి..జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి స్వీట్లు,పండ్లు పంపిణీ చేసి గజమాలతో తిరుపతి గౌడ్ సన్మానించేందుకు ముమ్మరంగా కాంగ్రెస్ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు.ఏర్పాట్లకు రంగం సిద్ధం చేయుటలో నిమగ్నమైనారు. చిన్నతనములోనే రాజకీయ రంగంలో తెరపైకి వచ్చిన తిరుపతి గౌడ్ జన్మదిన వేడుకలు.కనీ వీని ఎరుగని రీతిలో ఉండేందుకు ఆ పార్టీ నాయకులు విశేషంగా కృషి చేస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## కన్నాపూర్‌లో తల్లిపాల వారోత్సవాలు



కరీంనగర్/శంకరపట్నం/ఆగస్టు 6 (అక్షరం న్యూస్ )
శంకరపట్నం మండలం కన్నాపూర్ లో అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ నూనె రమ అధ్యక్షతన,ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అరుణ మాట్లాడుతూ శిశువుకు మొదటి టీకా లాగా తల్లిపాలు పని చేస్తాయని.బిడ్డలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందాన్నారు.మెదడు ఎదుగుదల,సంపూర్ణ పోషణ,మొదటి 6 నెలలు నీరు కూడా పట్టకుండా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత,జెండర్ స్పెషలిస్ట్ శైలజ, అంగన్వాడీ టీచర్లు కాటం రాజమణి,కాంత, ఆశా లు తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మెట్పల్లి రెడ్డి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి



కరీంనగర్/శంకరపట్నం/ఆగస్టు 6 (అక్షరం న్యూస్ )
శంకరపట్నం మండలం మెట్‌పల్లి రెడ్డి సంఘం గ్రామశాఖ అధ్యక్షుడిగా మాందాడి శ్రీనివాస్ రెడ్డిని గురువారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా నాగేల్లి తిరుపతిరెడ్డి, కార్యదర్శి వంగల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా మాందాడి రామిరెడ్డి ని లను ఎన్నుకున్నారు. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ..తనపై నమ్మకంతో గ్రామ శాఖ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి సంఘ సభ్యులతో కలిసి మండల వ్యాప్తంగా కృషి చేస్తానన్నారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘన పై కలెక్టర్కు ఫిర్యాదు



కరీంనగర్/శంకరపట్నం / ఆగస్టు 6 (అక్షరం న్యూస్ )
శంకరపట్నం సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కొయ్యడ పరుశురాం,ప్రధాన కార్యదర్శి కొయ్యడ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్కు ప్రోటోకాల్ ఉల్లంఘించిన మండల స్థాయి అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు.పరశురాం మాట్లాడుతూ ప్రభుత్వ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రోటోకాల్ లేని వ్యక్తులను అధికారులు ప్రాధాన్యత ఇవ్వడంతో సమీక్ష సమావేశాన్ని బై కార్ట్ చేసినట్టు తెలిపారు.అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడంతో క్షేత్రస్థాయిలో విచారణ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

## కంగ్టి తహసీల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



సంగారెడ్డి జిల్లా/కంగ్టి / ఆగస్టు 6 / అక్షరం న్యూస్ :కంగ్టి మండల తహసీల్దార్ కార్యా లయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ ప్రాం గణంలో ఉన్న జయశంకర్ చిత్రపటానికి త హసీల్దార్, రెవెన్యూ సిబ్బంది పూలమాల లు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సంద ర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మలి దశ తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చే సి, ప్రత్యేకరాష్ట్ర ఆకాంక్షనుసిద్ధాంత రూపం లో ప్రజల్లోకి తీసుకెళ్లిన మహనీయుడు ప్రొ ఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఆ యన ఆలోచనలు, ఆశయాలు నేటి తరాని కి ఎంతో స్ఫూర్తిదాయకమని, జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూకృషి చేయా లని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, ఆర్ఐ, విఆర్ఓలు , సర్వేయర్ కార్యాలయ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## మృత్యువుతో పోరాటం తాడు సాయంతో వాగు దాటుతున్న గైరాన్ తండావాసులు.

- భారీవర్షమొస్తే బాహ్య ప్రపంచంతో సం బంధమే కట్.
- గైరాన్ తండా కష్టాలకు శాశ్వత పరిష్కా రం ఏది?



సంగారెడ్డి జిల్లా/ సిర్గాపూర్ / ఆగస్టు 6 / అక్షరంన్యూస్:సిర్గాపూర్ మండలంలో కు రుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలో వాగు ప్రవాహం తీవ్రరూపం దాల్చడంతో గై రాన్ తండాపూర్తిగా జలదిగ్బంధంలో చిక్కు కుపోయింది. బాహ్య ప్రపంచంతో సంబం ధాలు తెగిపోవడంతో తండావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోజువా రీ నిత్యావసరాలు, అత్యవసర పనుల కో సం గ్రామస్తులు తమ ప్రాణాలను పణంగా పెట్టి వాగు దాటాల్సివస్తోంది. ప్రవాహ ఉ ధృతి ఎక్కువగా ఉండటంతో వాగుకు ఇరు వైపులా తాడును కట్టి, దాని సాయంతో సా హసోపేతంగావాగు దాటుతున్నారు.ఏమా త్రం పట్టు తప్పినా ప్రవాహంలో కొట్టుకుపో యే ప్రమాదం ఉందని, అధికారులు తక్షణ మే స్పందించి రాకపోకలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తండావాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



ఓదెల పెద్దపల్లి ఆగస్టు 06అక్షరం న్యూస్
ఓదెల తహసిల్దార్ కార్యాలయంలో కీర్తిశేషులు ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను తహసిల్దార్ బి వనజ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం తహసిల్దార్ బి వనజ నాయక్ మాట్లాడుతూ ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణకే ఒక దిక్సూచి జయశంకర్ ఆశయాలను అందరం కొనసాగించాలని పిలుపునిచ్చా రు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తో పాటు రెవిన్యూ ఇన్స్పెక్టర్ మరియు జిపిఓలు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

## కల్తీ కల్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 6/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని వెల్లుట్ల గ్రామంలో కల్తీకల్లు విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఎల్లారె డ్డి ఎస్సై 2 సుబ్రహ్మణ్యంచారి తెలిపిన వివ రాల ప్రకారం గురువారం సాయంత్రం 5 గం టల సమయంలో వెల్లుట్ల గ్రామానికి చెంది న సాతెల్లి నాగేశ్వర్ గౌడ్ అనే వ్యక్తి కల్లులో నిషేధిత మత్తు పదార్థాన్ని కలిపి అమ్ముతు న్నాడని పోలీసులకువిశ్వసనీయ సమాచా రం అందింది. అందిన సమాచారం మేరకు ఈగల్ టీంతో కలిసి పోలీసులు సంయుక్తం గా తనిఖీ నిర్వహించారు.తనిఖీల్లోలభ్య మైన ఆధారాల మేరకుఅతనిపై కేసు నమో దుచేసిదర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సైతెలిపారు

## ఓదెల కొలనూరు రోడ్డు 5 రోజుల పాటు బందు రవి తేజ ఎ ఈ ఈ



ఓదెల పెద్దపల్లి ఆగస్టు06 అక్షరం న్యూస్
ఓదెల–కొలనూరు రోడ్డు నేటి నుండి 5రోజుల పాటు తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు నీటి పారుదల శాఖ అధికారి ఎ ఈ రవితేజ పేర్కొన్నారు. ఓదెల మండల కేంద్రం సమీపంలో గల ఎస్సారెస్పీ ఆయకట్టు కాలువ ఓ టి ర్ 45 మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులు, రైతులు సహకరించాలని ఆయన ఈ మేరకు కోరారు. పనులు పూర్తి అయ్యేదాక సుమారు ఈ నెల 17 వరకు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు.

## గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయి వాటిని వెంటనే పరిష్కరించాలి సర్పంచ్ సతీష్



ఓదెల పెద్దపల్లి ఆగస్టు 06అక్షరం న్యూస్
ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు హాజరయ్యారు ఈ సందర్భంగా వాడి వేడి చర్చ మండల అభివృద్ధిపై జరిగింది ఈ తరుణంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్. పలు అభివృద్ధి సమస్యలను లేవనెత్తారు ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్.కనకి రెడ్డి మాట్లాడుతూ ఓదెల మండలం మండల కేంద్రం గా నూతన హంగులతో అభివృద్ధి చెందుతున్న తరుణం లో మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోస్టుమార్టర్ చేసే విధంగా హెల్త్ సెంటర్ ను అప్ గ్రేడ్ చెయ్యాలి అని అదేవిధంగా మండల కేంద్రంలో మూడు గుంటల స్థలం ఆయుర్వేద హాస్పిటల్ కి కేటాయించి ఆయుర్వేదిక్ ఆసుపత్రి నిర్మించుకునేందుకు ఆదేశాలు ఇవ్వాలని ఓదెల గ్రామ పంచాయతీ ఆవరణలో యువతకు డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవాలి అని అలాగే గ్రామంలో విద్యుత్ స్తంభాలు నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలి అని అదేవిధంగా నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ మరమ్మతులు చేసుకొని బస్ స్టాండ్ వినియోగం లోకి తీసుకోవాలి అని గ్రామ అభివృద్ధిలో భాగంగా మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని కోరారు దీనికి ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించి ఓదెల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని మండల కేంద్రాన్ని అన్ని రకాల సదుపాయాలతో సమకూర్చుకొందామని హామీ ఇచ్చారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలని హరిపురం సర్పంచ్



ఓదెల పెద్దపల్లి ఆగస్టు 06 అక్షరం న్యూస్
గురువారం జరిగిన ఓదెల మండల సర్వసభ్య సమావేశంలో
హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ హరిపురం గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని అభివృద్ధికి సంబంధించిన పలు కీలక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ నాగరాజు మాట్లాడుతూ హరిపురం నుండి కొలనూరు వెళ్లే మార్గమధ్యంలోని నాగులకుంట వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున అక్కడ కల్వర్టు నిర్మించాలని కోరారు.అదేవిధంగా బస్సు సౌకర్యం లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఇందుకోసం, సుల్తానాబాద్ నుండి వయా హరిపురం మీదుగా ఓదెల నుండి జమ్మికుంట వరకు ఆర్టీసి బస్సు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.హరిపురం గ్రామ నూతన గ్రామపంచాయతీ భవనం మరియు మహిళా సంఘం భవనాలకు ప్రహరీ గోడల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.గీత కార్మికుల కాలనీ నీటి సమస్యలు తీర్చడానికి వాటర్ ట్యాంక్ నిర్మాణం కి మంజూరు చేయాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్లకు కరెంటు పోల్స్ మరియు గ్రామంలోని ఇబ్బందికరంగా ఉన్న 11 కె.వి కరెంట్ లైన్ ఊరు బయట నుంచి వేయాలని కోరారు.ఇంకా, హరిపురం ప్రభుత్వ పాఠశాలకు మిగిలిన ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి చేయడంతో పాటు, యాదవ సంఘం భవన నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని కోరారు.దీనికి స్పందిస్తూఈ సమస్యలన్నింటినీ పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తెలిపారు.


## పరామర్శ



ఓదెల పెద్దపల్లి ఆగస్టు 06 అక్షరం న్యూస్
మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం జైపూర్ మండలంలోని రసూల్ పల్లె గ్రామంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ తండ్రి గజ్జి ఐలయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా మృతుడు ఐలయ్య ఫోటోకు పూలమాలవేసి నివాళు లర్పించిన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరచిన గుండేటి ఐలయ్య యాదవ్ కార్యక్రమంలో గుండేటి ఐలయ్య యాదవ్ తో పాటు ఓదెల మల్లన్న ఆలయం డైరెక్టర్ జంగా కొమురయ్య మాకోటి లక్ష్మయ్య బోయిని చేరాలు తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వైరా టౌన్ ప్రెసిడెంట్ వీరంశెట్టి సీతారాములు జన్మదిన వేడుకలు..

- సీతారాములకు ఘన సన్మానం..



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ ఆగస్టు 6 (అక్షరం న్యూస్)
వైరా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో ఒక అద్భుతమైన సంతోషకరమైన ఘట్టం చోటుచేసుకుంది.వైరాలో కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్న, వైరా టౌన్ ప్రెసిడెంట్ వీరంశెట్టి సీతారాములు ఎన్నికకు ముందు నుంచి ఎంతో సహకరించిన మన వైరా డివిజన్ గౌరవనీయులైన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంపూడి రోశయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు.ఈ సందర్భంగా రోశయ్య చేతుల మీదుగా వైరా టౌన్ ప్రెసిడెంట్ వీరంశెట్టి సీతారాములు కి ఘనంగా సన్మానించారు. సీతారాములు కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని, పార్టీకి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకువస్తారని రోశయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, తన ఎన్నికకు సహకరించిన పెద్దలు రాంపూడి రోశయ్య కి సీతారాములు కూడా తిరుసన్మానం చేసి గౌరవించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు 16వ డివిజన్ కౌన్సిలర్ బలరామయ్య , 17వ డివిజన్ కౌన్సిలర్ శ్రీమతి బత్తుల సుమతి – ఏడుకొండలు ,18వ డివిజన్ కౌన్సిలర్ శ్రీమతి గోరంట్ల శ్రీదేవి పిచ్చారావు పలువురు కాంగ్రెస్ పార్టీ రాంపుడి రాజ్యలక్ష్మి వైరా మార్కెట్ డైరెక్టర్ జాలాది తిరుపతిరావు నారుపోగు రవి బత్తుల భద్రయ్య గోరంట్ల లక్ష్మీనారాయణ ఓర్స్ నవీను తేజావత్ రాజా దామ శీను జాలాది రమేష్ అశోక్ రెడ్డి మెట్టెల రామకృష్ణ అదేవిధంగా 18 వ వార్డు లాలాపురం పాసంగిలపాటి రవి తేలూరి వీరయ్య చింతనపు ప్రసాదు మెరుగు వెంకటి మెరుగు శ్రీహరి చల్ల రాములు ఎస్కే జానీ ఎస్.కె మదర్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ వేడుక ఘనంగా నిర్వహించారు.ఇదే వేదికపై వైరా కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ వీరంశెట్టి సీతారాములు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించాము. వారికి శాలువా కప్పి సన్మానించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, పార్టీకి మరిన్ని సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నారు.

# ఓదెల మండల సర్వసభ్య సమావేశం




ఓదెల పెద్దపల్లి ఆగస్టు 06 అక్షరం న్యూస్
ఓదెల మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో అనిల్ రెడ్డి అధ్యక్షతతో అన్ని శాఖల అధికారులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరయ్యారు ఈ సందర్భంగా సమావేశం సాదాసీదాగా సాగింది వ్యవసాయ సాగునీటి శాఖ
త్రాగునీటి శాఖ
శిశు సంక్షేమ శాఖ
వైద్య శాఖ
విద్యాశాఖ
పశు సమర్ధ శాఖ
రోడ్డు భవనాల శాఖ
పేదరిక నిర్మూలన శాఖ గ్రామీణ ఉపాధి హామీ మరియు రెవిన్యూ అంగన్వాడి తదితర అంశాలపై వాడివేడిగా చర్చ జరిగింది సంబంధిత అధికారులు మండలంలో గ్రామాలలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు అంతేకాకుండా ఏ గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నదో సమావేశంలో చర్చకు రావడం జరిగింది
ఓదెల గ్రామాన్ని అన్ని అంగులతో అభివృద్ధి చేయాలి సర్పంచ్ సతీష్ ఓదెల సర్పంచ్ సతీష్ కనికి రెడ్డి మాట్లాడుతూ ఓదెల మండల కేంద్రంలో అనేక సమస్యలు ఉన్నాయని వెంటనే వాటిని పరిష్కరించి ప్రజలకు మెరుగైన సౌకర్యం అందించేందుకు సహకరించాలని సూచించారు గ్రామం మౌలిక వసతుల కోసం చర్యలు తీసుకోవాలని కోరిన హరిపురం సర్పంచ్ గ్యార వేణి విజయ నాగరాజు ఈ సందర్భంగా సర్పంచ్ విజయ నాగరాజు మాట్లాడుతూ హరిపురం గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని సుల్తానాబాద్ నుండి వయా హరిపురం ఓదెల జమ్మికుంటకు బస్సు సౌకర్యం కల్పించాలని అదేవిధంగా నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరు చేయాలని మహిళా భవనం కు పదారి గోడ మంజూరు చేయాలని అదేవిధంగా గ్రామంలో ఉన్న విద్యుత్తు స్తంభాలను ఊరు బయటకు తరలించాలని అదేవిధంగా రహదారి వెంబడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు వీటిపై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పందిస్తూ తప్పకుండా గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని వాటన్నిటిపై సమగ్రమైన సమాచారం సేకరించి తమకు అందించాలని అధికారులను సూచించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ప్రభుత్వం సాగునీరు ఎరువుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అధిక యూరియా డీఏపీ వినియోగం తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు రైతులు శాస్త్రీయ సాగు విధానంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు అదేవిధంగా ఎస్సారెస్పీ కాలువలను వెంటనే బుష్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని గ్రామాలలో తాగినీటి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తోపాటు జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అభివృద్ధి అధికారి జాలి రంగారెడ్డి ఎంపీడీవో అనిల్ రెడ్డి తహసిల్దార్ బి వనజా నాయక్ ఏపీఎం సంపత్ మండల వైద్యాధికారి సాయబిజీ కాన్ మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మండల విద్యాధికారి వై వి రమేష్ నీటిపారుదల శాఖ ఎ ఈ ఈ రవితేజ తో పాటు వివిధ శాఖల అధికారులు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ . సర్పంచులు సతీష్ కనకిరెడ్డి. గోలి లింగారెడ్డి గుగులోతు నిమ్మ పల్లె కనకయ్య రంగు మల్లేష్ గౌడ్ గంగిశెట్టి ప్రభాకర్ గ్యార వేణి విజయ నాగరాజ్ రాగిడి. మంగ శ్రీనివాసరెడ్డి అంబాల సారమ్మ కొమురయ్య చొప్పరి సంధ్య కుమార్ ముదిరాజ్ చిట్ల రామ్ ముదిరాజ్ ఊరకొండ సమ్మక్క . బొంగోని రమ శ్రీనివాస్ తంగెళ్ల నరసింహారెడ్డి తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ ను తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు




చొప్పదండి/ కరీంనగర్, ఆగస్టు 06(అక్షరం న్యూస్ )
లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షుడు లయన్ వల్లాల జగన్ ఆధ్వర్యంలో గురువారం రోజు తల్లిపాల వారోత్సవాలు భాగంగా స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వారికి తెలియజేస్తూ వారికి పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి దూస రాము ,చొప్పదండి సీనియర్ లయన్స్ వల్లాల కృష్ణ హరి కొల్లూరి ఆనందం,పెద్ది లక్ష్మీకాంతం,కొల్లూరి జితేందర్, తొడుపునూరి సత్యనారాయణ, నలుమాచు సుధాకర్, దూస కైలాస పతి,కోడూరు కృష్ణమూర్తి,అంగన్వాడి కేంద్రం ఆయా వీరబత్తిని మల్లేశ్వరి పాల్గొన్నారు.

## అలరించిన సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, ఆగస్టు 6/ అక్షరం న్యూస్ –:
మందమర్రి ఏరియాలోని సి ఈ ఆర్ క్లబ్ లో సింగరేణి ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే గురువారం ప్రదర్శించిన “సంఘం శరణం గచ్ఛామి” నాటక ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది.
మందమర్రి ఏరియా డీజీఎం పర్సనల్ సి. హెచ్ అశోక్ మరియు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి నాటికను ప్రారంభించారు. రెండు రోజుల పాటు నాటిక ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ క్రాంతి కుమార్ మంచిర్యాల్ ,ఎస్సీ లైసెన్ ఆఫీసర్ ఏ చంద్రమౌళి, సీనియర్ పిఓ సత్యనారాయణ, సీనియర్ పిఓ కార్తీక్ , విద్యార్థులు, పుర ప్రజలు పాల్గొన్నారు.




## ఆచార్య ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

- పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘన నివాళి.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / ఆగష్టు 06 / అక్షరం న్యూస్–:
పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ జీవితాంతం కృషి చేశారని, ఆయన ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, అకౌంటెంట్ నాగమణి, జూనియర్ అసిస్టెంట్లు జనార్దన్, రమాకాంత్, సురేందర్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వఆసుపత్రిలో ఉచితకంటిపరీక్షలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 6 /అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో జిల్లా అంధత్వనివారణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించా రు.నేత్ర వైద్య సహాయ అధికారి బి.హరికిషన్ రావు ఆధ్వ ర్యంలో 49 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఆరుగురికి బాన్సువాడ లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు.మరో 22మందికి కంటి అద్దాలను సూచించగా,ఒకరిని మెరుగైన చికిత్స కొరకు హైదరాబాదు లోని సరోజినీదేవి కంటి ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు.

## గ్యాస్ వినియోగదారులు తప్పనిసరి కేవైసీ చేసుకోవలి-హెచ్.పీ గ్యాస్

- ఆగస్టు 15 చివరి తేదీ... తానం శ్రీనివాసరావు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /ఆగస్టు 6 / అక్షరం న్యూస్ –: గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ నెల 15 లోపు కేవైసీ చేయించుకోవాలని , హెచ్.పీ గ్యాస్, మేనేజర్ తానం శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 15 లోపు గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్కరు కేవైసీ చేయించుకోవాలని లేనిపక్షంలో గ్యాస్ బండ తోపాటు సబ్సిడీ రాదు అని తెలిపారు. అంతేకాకుండా అట్టి వినియోగదారుడు కమర్షియల్ ధర రేటుకు సిలిండర్ తీసుకోవాల్సి వస్తుంది అని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం కేవైసీ చేయించాలని చెప్తున్నప్పటికీ వినియోగదారులు జాప్యం చేస్తున్నారన్నారనీ ,ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15 లోపు కేవైసీ చేయించుకోవాలని, మీ సమీపంలోని గ్యాస్ డీలర్ల వద్ద గాని, గ్యాస్ డెలివరీ బోయ్ వద్ద గాని కేవైసీ చేయించుకోవచ్చు అన్నారు. ఉజ్వల కనెక్షన్ దారులు కేవైసీ చేయించుకోని ఎడల 350 రూపాయలు సబ్సిడీ నిలిపివేయబడుతుందని, ఈనెల 16 నుండి కేవైసీ చేయించుకొని గ్యాస్ వినియోగదారులు కమర్షియల్ ధర లోకి వెళ్ళటం జరుగుతుందని దీని మూలంగా 2500 నుండి 3000 వరకు గ్యాస్ కొనుగోలు చేయవలసి వస్తుందని ములకలపల్లి హెచ్.పీ గ్యాస్ మేనేజర్ తెలిపారు.

## రుణ బకాయిల వివాదం.. మహిళా సంఘ సభ్యులపై దాడి

- రూ. లక్ష బకాయిలపై ప్రశ్నించడంతో ఘర్షణ.. ఇద్దరికి గాయాలు..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ఆగస్టు 06/అక్షరం న్యూస్:– హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో రుణ బకాయిల వివాదం మహిళా సంఘ సభ్యులపై దాడికి దారితీసింది. నవచైతన్య వివో జ్యోతి సంఘానికి చెందిన పోలు లలిత, బోడ స్వరూపులపై అదే గ్రామానికి చెందిన ఓ మహిళ దాడి చేయడంతో ఇద్దరూ గాయపడ్డారు.గ్రామైక్య సంఘ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితురాలు సంఘం నుంచి తీసుకున్న శ్రీనిధి తదితర రుణాలకు సంబంధించి సుమారు రూ.లక్ష బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ విషయమై గత నెల జరిగిన వివో సమావేశంలో సభ్యులు ప్రశ్నించగా ఆమె ఆగ్రహానికి గురై దుర్భాషలాడుతూ లలితపై దాడికి యత్నించిందని తెలిపారు. దీంతో బాధితురాలు గత నెల 15న పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.గురువారం రుణం చెల్లించాల్సిన రోజు కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశావనే కక్షతో లలిత, స్వరూపులపై దాడి చేసి గాయపరిచిందని సంఘ సభ్యులు ఆరోపించారు. గాయపడిన ఇద్దరూ చికిత్స పొందారు. నిందితురాలిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘ సభ్యులకు రక్షణ కల్పించాలని వారు పోలీసులను కోరారు.

## బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ ఆహ్వానం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 6/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ ఆలయంలో రానున్న ఆదివారంనిర్వహించనున్న బోనాల పండు గ ఉత్సవాలకు హాజరు కావాలని ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఎల్లారెడ్డి ఎ మ్మెల్యే మదన్ మోహన్ రావును కలిసి మ ర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానాన్ని స్వీక రిస్తూ,బోనాలమహోత్సవాల్లో తప్పకుండా పాల్గొంటానని తెలిపారు. బోనాల పండుగ నుభక్తిశ్రద్ధలతో,సంప్రదాయబద్ధంగానిర్వహించాలని ఆకాంక్షిస్తూ ఆలయ కమిటీ స భ్యులకు శుభాకాంక్షలుతెలిపారు.ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుకురుమసాయిబా బా, పాంద్రే వినోద్ కుమార్, మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ పప్పువెంకటేశం, ప్యాలాల రాములు,డిసిసి ఉపాధ్యక్షుడుమంచిర్యాల విద్యాసాగర్, మునిసిపల్ కౌన్సిలర్ గాదె తి రుపతి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో దొంగల రాజ్యం సాగుతోంది






- బద్లావ్ జరూరీ హై మార్పు కావాలి.
- కేంద్రంలోని బిజెపి ప్రజావ్యతిరేక విధానాలు తిప్పి కొడదాం.
- యువత పోరాటంతో దిగొచ్చిన మోడి సర్కార్.
- ఫ్యూచర్ సిటీ ఓకే పేదల ఇళ్ల సంగతి ఏంటీ?
- కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలు నిలుపుకోవాలి.
- ప్రజా ప్రయోజనాల కోసం కడదాకా పోరాడేది కమ్యూనిస్టులే.
- సిపిఐ ఏఐటియూసి ఐక్యపోరాటంతో దక్కిన ఓసి టూ డిప్సైట్ బ్లాక్.
- స్థానిక సంస్యల పరిష్కారకోసం నిరంతర ఉద్యమాలు.
- ఘనంగా ప్రారంభమైన ప్రజాచైతన్య యాత్ర.
- ఆకట్టుకున్న డప్పు వ్యాయిద్యాలు నృత్యాలు.
- అడుగడుగునా ప్రజల బ్రహ్మ రథం.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని.


భద్రాద్రి కొత్తగూడెం / పినపాక / ఆగస్టు 6 అక్షరం న్యూస్ –: బిజేపి రూపాన దేశంలో దొంగల రాజ్యం సాగుతోందని, ఆ దొంగల నుండి



దేశాన్ని కాపాడుకుని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు బద్లావ్ జారూరి హై మార్పు కావాలని, మార్పు అనివార్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కేంద్రంలో నానాటికీ పెరిగిపోతున్న బీజేపీ ప్రజావ్యతిరేక పాలనను నిరశిస్తూదేశవ్యాప్త పిలుపులో భాగంగా ప్రజాచైతన్య యాత్ర గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ పరిధిలోని ఏడూళ్లబయ్యారం గ్రామంలో కూనంనేని సిపిఐ జెండాను ఊపి ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆ గ్రామంలోని ఏఐటియూసి కార్యాలయంలో ఏఐటియూసి జెండాను, బయ్యారం క్రాస్ రోడ్లోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. తొలిరోజు బయ్యారం క్రాస్రోడ్ మీదుగా రామానుజవరం, మణుగూరు, అశ్వాపురం, మొండికుంట వరకు ప్రజాచైతన్యయాత్ర సాగింది. యాత్రకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మ రథం పట్టారు. డప్పు వాయిధ్యాలు నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, మోడి అనుకూల కార్పోరేట్ శక్తుల రూపంలో దేశంలో దొంగల రాజ్యం సాగుతోందన్నారు. దేశ ప్రజల సంపదను కారుచౌకుగా దోచుకుంటున్నారని మండిపడ్డారు. నీట్ పేపర్ లీకేజీ దొంగలు, ప్రజా ధనాన్ని కారుచౌకుగా దోచుకునే బడా చోరీలు, పరిశ్రమల్లో కార్పోరేట్ ఆస్పత్రుల్లో సిఎంఆర్ఎఫ్ నిధుల మాయలో, విద్య వైద్యం ప్రైవేటు వంటి దొంగల రాజ్యం దేశంలో నిసిగ్గుగా సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దొంగలందరినీ పెంచి పోషిస్తున్న మోడి భరతం త్వరలోనే పడతామని చెప్పారు. నిత్యవసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా వాటిని అదుపు చేయలేకపోతున్నారని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన బిజేపి నిరుద్యోగ భారతాన్ని తయారు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో దేశ యువత క్రియాశీలక । పాత్ర పోషిస్తూ చేసిన పోరాటం దేశం చరిత్రలోనే చిరస్మరణీయమని, ఆ పోరాటానికి కేంద్రం దిగిరాక తప్పలేదని, యువత దెబ్బకు విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు. యువతరం తలుచుకుంటే ఏదైనా సాధ్యమే అని దేశతలరాతని మార్చే సత్తా యువతకే ఉందన్నారు. కేంద్రంలో సాగుతున్న నిరంకుశ పాలన వల్ల ధరలు

పెరిగిపోతున్నాయని, సార్వత్రిక విద్య వైద్యం అందుబాటులో లేదని, యువత నిరుద్యోగ సమస్యతో సతమతమవుతున్నారని పంటలకు కనీస మద్దతు ధర లేదని, కార్మిక హక్కులు కాలరాస్తున్నారని, దళితులు ఆదివాసీలపై అకృత్యాలు నానాటికీ పెరిగిపోతున్నాయన మండిపడ్డారు.ఇంకా చూస్తూ ఊరుకుంటే దేశానికి భావితరానికి మంచిది కాదని చెప్పారు.

ఇప్పటికైనా మోడి ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు యువత, మేధావులు, ఉద్యోగులు, సబ్బండ వర్గాలు నడుంబిగించి బిజేపిని గద్దె దించాలని చెప్పారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను ఇప్పటికైనా నిలుపుకోవాలన్నారు. హైదరాబాద్ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ నిర్మించడం సరేనని, కానీ రాష్ట్రంలో పేదల ఇళ్ల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక పెండిగ్ సమస్యలు ఉన్నాయని వాటిని పర్కిరించేందుకు ప్రభుత్వం చొరవచూపాలని చెప్పారు. ఓట్ల కోసం కమ్యూనిస్టులతో స్నేహం చేసి ఆ తర్వాత బోడమలయ్య చందంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. మాకు కుర్చీలు అవసరం లేదని ప్రజల పక్షాన అనునిత్యం పోరాటాలు సాగిస్తూనే ఉంటామని చెప్పారు. కమ్యూనిస్టులను తక్కువ చేసి చూస్తే కాంగ్రెస్కు కూడా బిఆర్ఎస్కు పట్టిన గతే పడుతుందని చెప్పారు. తమ సంఖ్య మీకు తక్కువే కనబడవచ్చు గానీ రాష్ట్రంలో అధికారం నుంచి దించేది, అధికార పీఠం ఎక్కించేది



కమ్యూనిస్టులే అని చెప్పారు. ఇప్పటికైనా పొత్తు ధర్మాన్ని పాటించాలని హితవు పలికారు. స్థానిక సంస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతర పోటాలు సాగిస్తుందని సింగరేణి సంస్థకు ఓసి టూ డిప్ సైడ్ బొగ్గు బ్లాక్ దక్కిందుకు సిపిఐ ఏఐటియూసి ఐఖ్యపోరాటాలే కారణం అన్నారు. సింగరేణి సంస్థ మనుగడ కోసం అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. తలాపునే గోదావరి జలాలు ఉన్నా జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా నీరు అందడం లేదని, సీతారామ, సీతమ్మధారా ప్రాజెక్టుల ద్వారా గోదావరి జలాలను ఇతర జిల్లాలకు తరలించుకుపోయే ప్రయత్నం సాగిస్తున్న పాలకులు ఈ జిల్లాకు సాగునీరు అందించిన తర్వాతే ఇతర జిల్లాలకు తరలించుకుపోవాలని చెప్పారు. లేదంటే ఉద్యమాల ద్వారా తమ జలాలను తాము దక్కించుకుంటామని చెప్పారు. జిలాల్లో మిగిలిన పోడు భూములకు పట్టాలివ్వాలని, అర్హులన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని, ఇందరమ్మ ఇళ్ల లబ్దిదారులకు సకాలంలో

బిల్లులు మంజూరు చేయాలని తరతరాలుగా గిరిజనులతో పాటు సహజీవనం సాగిస్తున్న వారికి భూ హక్కులు కల్పించాలని ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి హేతుబద్ధమైన పరిహారం ఇవ్వాలని, పొలుసుబొంత ప్రాజెక్టును పూర్తి చేయాలని, బిటిపిఎస్ నిర్వాసితులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని అసంఘటిత రంగ కార్మికులకు సమగ్రచట్టం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎప్పటికీ ఎప్పటికీ పోరాటాలు సాగిస్తుందని, కమ్యూనిస్టుల పనైపోయిందని పేలేవారికి తమ పోరాటాలు వాటి విజయాలే సరైన సమాధానాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వర్లు, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డిపుల్లారెడ్డి, నరాటి ప్రసాద్, మున్నా లక్ష్మీ కుమారి, ఎస్ డి సలీం, కే సారయ్య, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, కమటం వెంకటేశ్వరరావు, మువ్వా వెంకటేశ్వరరావు రేసు ఎల్లయ్య దేవరకొండ శంకర్ యు రాహుల్ ఎస్కే ఫహీమ్, మహిళా సమాఖ్య, విద్యార్థి యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ,నిరాడంబర జీవనానికి ఆదర్శం ప్రొఫెసర్ జయశంకర్





- టాస్క్ జిల్లా కన్వీనర్: డాక్టర్ బాలు

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 6/అక్షరం న్యూస్: ప్రొఫెసర్ జయశంకర్ ని జాయితీ నిరాడంబర జీవనానికి ఆదర్శమ ని టాస్క్ జిల్లాకన్వీనర్ డాక్టర్ బాలు అన్నా రు.గురువారంకామారెడ్డి జిల్లా కేంద్రంలో తె లంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిసందర్భంగాతెలంగాణఅధ్య యన సమాలోచన కేంద్రం (టాస్క్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆరోజు శ్రీనివాస్ సూచన ల మేరకు జయశంకర్ సార్ వారసత్వం – నేటి తరం బాధ్యత అనే అంశంపై కర్షక్ బి .ఎడ్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచ న పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టాస్క్ జి ల్లా కన్వీనర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆ చార్యజయశంకర్ తెలంగాణవాదాన్నిగ్రామ స్థాయిలోబలంగా వినిపించి వ్యాపింపజేసి న గొప్పవ్యక్తి అని అన్నారు.తెలంగాణ స మస్యల పైన విద్యార్థులు ప్రశ్నించడానికి సిద్ధంగాఉండాలని, తెలంగాణకోసం అవు సులు బాసిన అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరూగుర్తుంచుకోవాలని అన్నారు. నీళ్లు నిధులు,నియామకాలను సాధించుకోవడా నికి అవసరమైతే ఉద్యమ బాట పట్టడానికి సిద్ధం అవ్వాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. అనంతరం వ్యాసరచన పోటీల విజేతలువిజన్ జూనియర్ కళాశాల విద్యా ర్థిని సిరిచందన(ప్రధమ బహుమతి) సాంధీ పని డిగ్రీ కళాశాల విద్యార్థినీ పర్వాన (ద్వితీ య బహుమతి),జీవిత(తృతీయబహుమ తి),కన్సోలేషన్ బహుమతులు శ్రీలిక,దీర్ఘ లకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవి ఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అందజేశా రు.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్య క్షుడు ఎర్రం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకన్న, విజన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నరేం దర్ గౌడ్,సీనియర్ అధ్యాపకులు విజయ రామరాజు,టాస్క్ సభ్యులు కొంక దేవేందర్ కిషన్, బీమగౌడ్,ప్రశాంత్ తదితరులుపాల్గొ న్నారు.

## జయశంకర్ ఆశయాలు.. గద్దర్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం..

- ప్రజా సంఘాల నాయకులు.



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ ఆగస్టు 06/అక్షరం న్యూస్:-

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 77వ జయంతి ప్రజా యుద్ధనౌక గద్దర్ మూడవ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ముందుగా ముల్కనూరు ప్రజా గ్రంథాలయం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని మేధస్సును అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణకు జరిగిన అన్యాయాలను దేశవ్యాప్తంగా చాటి చెబుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా నిరంతరం ఉద్యమించారని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటికీ ఆయన ఆకాంక్షించిన సామాజిక న్యాయం సమాన అభివృద్ధి నిరుద్యోగులకు ఉపాధి పేదలకు సంక్షేమం పూర్తిస్థాయిలో అమలు కావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రజా గాయకుడు గద్దర్ తన పాటలను ప్రజా చైతన్యానికి ఆయుధాలుగా మలుచుకుని పేదలు దళితులు బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమ యోధుడని కొనియాడారు. జయశంకర్ సిద్ధాంతాలు గద్దర్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకాలని సమాజంలో అసమానతలు అన్యాయాలపై పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి, మండల జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, కవ్వం లక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊస కోయిల ప్రకాష్, రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఆదరి రవీందర్, పోగుల శ్రీకాంత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్, ప్రజాసంఘాల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశ్రామిక విద్యా పర్యటనలో యస్.బి.ఐ.టి. విద్యార్థులు..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ ఆగస్టు 6 (అక్షరం న్యూస్)

విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, స్టార్టప్ వ్యవస్థ, ఇంక్యుబేషన్, హ్యాకథాన్‌లు, ఐడియాథాన్‌లపై అవగాహన కల్పించే లక్ష్యంతో తమ కళాశాల విద్యార్థులు హైదరాబాద్‌లోని ప్రముఖ ఆవిష్కరణ కేంద్రాలైన ఉయ్-హబ్, టి-హబ్, టి-వర్క్స్ లను పారిశ్రామిక విద్యా పర్యటనలో భాగంగా సందర్శించారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల నిపుణులు విద్యార్థులకు స్టార్టప్‌ల స్థాపన, ఇంక్యుబేషన్ ప్రక్రియ, వినూత్న ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా మలచే విధానం, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. హ్యాకథాన్‌లు, ఐడియాథాన్‌లు విద్యార్థుల సమస్య పరిష్కార సామర్థ్యాన్ని, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. టి-వర్క్స్ లో అత్యాధునిక ప్రోటోటైపింగ్ సదుపాయాలు, డిజైన్ మరియు తయారీ సాంకేతికతలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. కళాశాల వైస్-ఛైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ ఉయ్-హబ్‌లో మహిళా పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహక కార్యక్రమాల గురించి తెలుసుకోగా, టి-హబ్‌లో స్టార్టప్‌ల అభివృద్ధి, మెంటరింగ్, పెట్టుబడి అవకాశాలు, ప్రపంచ స్థాయి ఇంక్యుబేషన్ విధానాలపై విద్యార్థులు సమగ్ర అవగాహన పొందారని తెలిపారు. ఈ పారిశ్రామిక విద్యా పర్యటన ద్వారా విద్యార్థులు నూతన ఆవిష్కరణలు, వ్యవస్థాపకత (ఎంట్రప్రెన్యూవర్షిప్), పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం పట్ల మరింత ఆసక్తిని పెంపొందించుకున్నారని, భవిష్యత్తులో హ్యాకథాన్‌లు, ఐడియాథాన్‌లు, స్టార్టప్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, ఇన్నోవేషన్ సెల్ ఇన్‌ఛార్జ్ పి. అశ్విని, టి.పి.ఒ. డా" యన్. సవిత తదితరులు పాల్గొన్నారు.


# నాలుగు వరుసల రోడ్డు విస్తరణకు' హైకోర్టు బ్రేక్ '



- హైకోర్టు కీలక మధ్యంతర ఉత్తర్వులు జారీ

చిగురుమామిడి/ఆగస్టు 07, అక్షరం న్యూస్,

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామం నుండి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ వ్యవహారంలో చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో నాలుగు వరసల రహదారి విషయంలో తెలంగాణ హైకోర్టు కీలక మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నాలుగు వరుసల రహదారి విస్తరణ అంశంపై దాఖలైన రిట్ పిటిషన్లపై బాధితులకు స్టేటస్ కో యధాత స్థితి కొనసాగించాలని ఆదేశిస్తూ హైకోర్టు ఉపశమనం కల్పించింది. మొదట ప్రధాన పిటిషనర్ కందుకూరి లక్షణాచారి, కక్కర్ల బాలయ్య, కెమ్మసాగరం వెంకటయ్య, ఓరుగంటి భారతీ దేవి, వంతడుపుల మల్లయ్య, పిట్టల రమేష్, గైనిశ్రీనివాస్, బో ల్లబతిని రాజేశం, మొలుగురి వెంకటాద్రి, వంతడుపుల వినయ్, సిలుమోజు యశోద మొదలైన 11 మంది దాఖలు చేసిన రిట్ పిటిషన్ పై ఆగస్ట్ 4న విచారణ చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరపల్లి నంద 11 మంది మందికి చెందిన ఆస్తులపై ప్రస్తుతం ఉన్న పరిస్థితి కొనసాగించాలని ఆదేశిస్తూ మద్యంతర ఉత్తర్వులు స్టేటస్ కో జారీ చేశారు. దీంతో పిటిషన్ బాధితులకు హైకోర్టు తాత్కాలిక రక్షణ కల్పించింది. వాదన ప్రకారం గ్రామ పంచాయతీ కార్యదర్శి కి, సర్పంచ్ కి ఇండ్ల కూల్చివేతపై ఎలాంటి అధికారాలు ఉన్నాయని,గ్రామ ప్రజలకు నోటీసులు జారీ చేశారని తెలిపారు , అధికారులు చట్టబద్ధమైన ప్రక్రియ అనుసరించకుండా తమ అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా, భవిష్యత్తులో 4,6 వరుసల రహదారి నిర్మాణం బైపాస్ ద్వారా రోడ్డు నిర్మిస్తే బాగుంటుందనే విషయం ఆలోచించకుండ , నష్టపరిహారం చెల్లించకుండానే రోడ్డు విస్తరణ పేరుతో తమ ఆస్తులపై చర్యలకు సిద్ధమవుతున్నారని కోర్టు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. పిటిషనర్ల తరపున న్యాయవాదులు వి.వెంకట సుబ్రహ్మణ్యం, దాసరి శ్రీనివాస్ రెడ్డి వాదనలు వినిపించడం జరిగింది. దీనిపై స్పందించిన హైకోర్టు తదుపరి విచారణ వరకు ఆస్తులపై కూల్చివేయడం స్వాధీనం లేదా ఇతర జోక్యం చర్యలు చేపట్టాలని స్టేటస్కో కొనసాగించాలని ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు 11 2026 కు వాయిదా పడడం, ఈ నాలుగు వరసల రహదారి విస్తరణ అంశంపై పిటిషనర్లుకు హైకోర్టులో స్టేటస్ కో



**HIGH COURT FOR THE STATE OF TELANGANA : HYDERABAD**

**MAIN CASE NO: W.P.No.25459 OF 2026**

**PROCEEDING SHEET**

| SL. NO | DATE | ORDER | OFFICE NOTE |
|---|---|---|---|
| | 04.08.2026 | SN,J<br>**W.P.No.25459 OF 2026**<br>Heard Sri Dasari Srinivas Reddy, learned counsel appearing on behalf of the petitioners, learned Assistant Government Pleader for Roads and Building appearing on behalf of the respondent Nos.1 & 2 and the learned Assistant Government Pleader for Panchayatraj appearing on behalf of respondent No.3.<br>List on 11.08.2026 in the **'MOTION LIST'**.<br>**Status-quo existing as on the date to be maintained in respect of houses bearing Nos.4-37, 5-33, 6-43, 7-87, 7-84/1, 4-39/1, 5-31, 7-88, 5-65 and 5-32, situated at Sundaragiri Village, Chigurumamidi Mandal, Karimnagar District, till 11.08.2026.**<br>SN, J<br>dv | |

ఉత్తర్వులు జారీ చేయడం హుస్నాబాద్ నియోజకవర్గం లో చర్చంశనీయం గా మారింది. చట్టబద్ధమైన ప్రక్రియ ప్రజల అభ్యంతరాల పరిశీలన, భవిష్యత్తులో4,6 వరుసల రోడ్డుకు, నేషనల్ రోడ్డుకు, గ్రీన్ ఫీల్డ్ రహదారికి బైపాస్ రోడ్డు అనుకూలమని ప్రతిపాదన, అదేవిధంగా ఉత్తర తెలంగాణ నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తులో మంచి ప్రదాన రాష్ట్ర, జాతీయరహదారి నిర్మించాలంటే బైపాస్ రోడ్డు ద్వారానే నిర్మించాలని,తగిన నష్టపరిహారం వంటి పలు అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని హైకోర్టు మధ్యంతర ఉత్తరలు స్పష్టం చేస్తున్నాయని న్యాయవార్గాలు అభిప్రాయపడుతున్నారు.

# ప్రతి రేషన్ కార్డుదారునికి నెలకు 6 కిలోల ఉచిత సన్నబియ్యం అందిస్తున్నాం...

- రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- దేశంలోనే రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ..
- కూసుమంచి మండలం ఈశ్వర మాదారం గ్రామంలో మూడు నెలల ఉచిత సన్న బియ్యం పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి..

ఖమ్మం జిల్లా/ కూసుమంచి, ఆగస్టు 6 (అక్షరం న్యూస్)

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రతి లబ్ధిదారునికి ప్రతి నెల 6 కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం అందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం కూసుమంచి మండలం ఈశ్వర మాదారం గ్రామం చౌక ధరల దుకాణంలోజిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసి రేషన్ కార్డుదారులకు మూడు నెలల ఉచిత సన్నబియ్యాన్ని మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదలకు భద్రత, భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మన ప్రభుత్వం ప్రతి వ్యక్తికి ప్రతినెల 6 కేజీల సన్నబియాన్ని అందిస్తుందని తెలిపారు. దేశంలో రేషన్ వ్యవస్థ ద్వారా నాణ్యమైన సన్నబియ్యాన్ని ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని అన్నారు. గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యాన్ని చాలా మంది వినియోగించకుండా అమ్మేయడం లేదా రీసైక్లింగ్ పేరుతో అక్రమాలకు గురికావడం వల్ల ప్రభుత్వ ధనం వృథా అయ్యేదని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం నాణ్యంగా ఉండటంతో ప్రజలు స్వయంగా వినియోగిస్తున్నారని, ఒక్క గింజ తక్కువ వచ్చినా డీలర్లను ప్రశ్నించే స్థాయికి ప్రజల్లో చైతన్యం వచ్చిందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు మెరుగైన ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మంత్రి చెప్పారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం



అందిస్తున్న సన్నబియ్యం నాణ్యత ఎంతో బాగుందని, గతంలో రేషన్ బియ్యాన్ని విక్రయించేవాళ్లమని, ఇప్పుడు మాత్రం కుటుంబ సభ్యులే వినియోగిస్తున్నామని, ఉచిత సన్నబియ్యం వల్ల తమ కుటుంబా లకు ఎంతో మేలు జరుగుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రేషన్ షాప్ డీలర్ వై. సైది రెడ్డి, గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ ప్రారంభం..

- మండల వ్యవసాయ శాఖ అధికారి తాజుద్దీన్

ఖమ్మం జిల్లా /తల్లాడ టౌన్ ఆగస్టు 6 (అక్షరం న్యూస్)



రైతులకు సబ్సిడీ ఎరువులు పారదర్శకంగా, సులభంగా అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 07-08-2026 నుండి ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ ఎఫ్ ఎఫ్ ఎస్ ఫ్రేమ్ వర్క్ ఫెర్టిలైజర్ సేల్ యాప్‌ను అందుబాటులోకి తల్లాడ మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్ తీసుకొచ్చింది అని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ ఇంటి వద్ద నుంచే సమీపంలోని ఎరువుల దుకాణాలు, పిఎసిఎస్ సొసైటీలు మరియు ఇతర విక్రయ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను తెలుసుకుని, ఓటీపీ ద్వారా ఎరువులను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. పట్టాదారు పాసుపుస్తకం లేకున్నా, ఫార్మర్ ఐడి లేదా ఆధార్ ఉన్న కౌలు రైతులు సహా పంటలు సాగు చేసే ప్రతి రైతు ఈ యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకుని కొనుగోలు చేసే అవకాశం కల్పించబడింది. రైతు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, ఎరువుల సరఫరాలో పారదర్శకత, సమర్థవంతమైన పంపిణీ, రైతులకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. అందువల్ల రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకుని సబ్సిడీ ఎరువులను పొందవలసిందిగాకోరడమైనది. సెల్‌ఫోన్ లేని రైతులు మీ సేవ కేంద్రాల ద్వారా కూడా ఎరువులను బుక్ చేసుకోవచ్చు. సహాయం కోసం టోల్‌ఫ్రీనంబర్:1800-123-7157కుకాల్చేయవచ్చు. అదేవిధంగా, ప్రతి ఎరువుల విక్రయ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన వాలంటీర్లు, డీలర్స్ రైతులకు ఉచితంగా ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ సేవలు అందిస్తారు. అని ఏవో తాజుద్దీన్ తెలిపారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి



కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 06/అక్షరం న్యూస్:

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి ఉత్సవాన్ని హుజురాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవాధ్యక్షులు జనార్ధన్ అధ్యక్షుడు సందేల వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలి దశ ఉద్యమానికి పునాదిగా నిలచి మలిదశ ఉద్యమానికి నాంది పలికిన ఒక సిద్ధాంతకర్తగా ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యమ సేవలు తెలంగాణ ప్రజల గుండెలో అజరామరంగా నిలుస్తాయని పేర్కొంటూ వారి సేవలు అనిర్వచనీయమని కొనియాడినారు అతని ఉద్యమ సిద్ధాంతమైనా నీళ్లు నిధులు నియామకాలు తెలంగాణ ఉద్యమానికి మూల బిందువుగా నిలచి తెలంగాణ రాష్ట్రము ఆవిర్భవించడానికి తోడ్పడిందన్నారు అతని సిద్ధాంతానికి ఆకర్షితులై ఎందరో మహానుభావులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం ఎంతో మంది యువకులు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కొరకు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించడం జరిగిందన్నారు ఎంతోమంది యువకుల త్యాగాల పునాదుల మీద ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రాన్ని అతని ఆశయాలకు అనుకూలంగా నీళ్లు నిధులు నియామకాలకు తగు ప్రాధాన్యత నిచ్చి పరిపాలించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూలే కమిటీ అధ్యక్షుడు చెల్లూరి రఘు చారి బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, జాతీయ బీసీ సంక్షేమ హుజురాబాద్ నియోజకవర్గం మహిళా జనరల్ సెక్రెటరీ దేవ సాని ప్రియదర్శిని, కొలిపాక క్రాంతి కుమార్, సొల్లు శంకర్, తిప్పారపు భువనచంద్ర, ఎస్ సృజన, కాళేశ్వరం సాల్మన్, పోతారపు అశోక్, పోగు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురం ప్రాథమిక పాఠశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.30 లక్షలు మంజూరు...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- విద్యార్థుల కోసం సొంత నిధులతో షెడ్ నిర్మించిన ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరాను అభినందించిన ముఖ్యమంత్రి..
- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్..
- పాఠశాల పునరుద్ధరణ పనులకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు ఆదేశం..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ ఆగస్టు 6( అక్షరం న్యూస్)

తిరుమలాయపాలెం మండలం గోపాల పురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితిపై వచ్చిన వార్తకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించాలని ఆదేశించారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.గురువారం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గోపాలపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాఠశాల భవనం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గోపాలపురం ప్రాథమిక పాఠశాల భవనం కూలిపోయే పరిస్థితిలో ఉండటంతో గతంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద ఎంపిక చేసి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టలేదని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల చదువుకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరా తన సొంత నిధులు రూ.40 వేల వ్యయంతో తాత్కాలిక షెడ్ నిర్మించి తరగతులు నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. విద్యార్థుల పట్ల ఆమె చూపిన బాధ్యత, అంకితభావాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరాను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవా దృక్పథం ఆదర్శప్రాయమని ప్రశంసించారు.గోపాలపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.30 లక్షలు మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు.పాఠశాల పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నందున నాణ్యతతో, వేగవంతంగా పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ విల్సన్ ఎంపీడీఓ సిలార్ సాహెబ్, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఏఎంఓ., ఎంఈఓ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావానికి అనుగుణంగా రిడ్జ్ అండ్ ఫరో (జంట సాళ్ల) పద్ధతిలో పత్తి సాగు --

- పంటలో మంచి ఫలితాలు వస్తాయి.
- జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు సునీత



కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 06/అక్షరం న్యూస్:

ఎల్ ని నో ప్రభావానికి అనుగుణంగా రెడ్ అండ్ ఫరో (జంటసాళ్ల) పద్ధతిలో పత్తి సాగు లో మంచి ఫలితాలు ఇల్లందకుంట మండలానికి చెందిన శ్రీరాములపల్లె రైతు బోగ సూర్యప్రకాశ్ మంచి ఫలితాలు సాధిస్తున్నారని వ్యవసాయ సహాయ సంచాలకులు సునీత అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూలిఈ పద్ధతి వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలను సహాయ వ్యవసాయ సంచాలకులు వివరిస్తూ కొన్ని ముఖ్య సూచనలు చేయడం జరిగింది. అందులో ముఖ్యమైన అంశాలు:-

ఒక వరుస విడిచి మరోక వరుస ద్వారా నీరు ఇవ్వడం వల్ల నీటి వినియోగం తగ్గుతుంది నేలలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉంటుంది. వేర్ల ఎదుగుదల మెరుగై మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయి.నీటి వినియోగం సమర్థవంతంగా జరుగుతుందిఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.పురుగు, వ్యాధుల ప్రభావం కొంతవరకు తగ్గే అవకాశం ఉంటుంది.పత్తి దిగుబడి మరియు నాణ్యత మెరుగుపడే అవకాశాలు ఉంటాయివాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు చేయడానికి ఈ పద్ధతి రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని, రిడ్జ్ అండ్ ఫరో (జంట సాళ్ల) విధానాన్ని అవసరానికి అనుగుణంగా అవలంబించడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత అన్నారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ అధికారి సూర్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారులు రాకేష్, మమత, సంగీత, రవళిక, రైతులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలన్నింటినీ నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం...

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో
- రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ..
- భూ సమస్యలను పరిష్కరించి అర్హులైన
- ప్రతి రైతుకు పట్టాదారు పాస్‌బుక్ అందిస్తాం..
- కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన
- మంత్రి పొంగులేటి..



ఖమ్మం జిల్లా/కూసుమంచి ఆగస్టు 6( అక్షరం న్యూస్)

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.రాజుపేట బజార్ గ్రామం వద్ద ఈశ్వర మాదారం నుండి భద్రు తండా వరకు రూ.1.76 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ఈశ్వరమాదారం-భద్రు తండా రోడ్డు నుండి తాళ్లగడ్డ తండా వరకు రూ.50 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం చౌటుపల్లి గ్రామంలో రూ.3.20 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు, లింగారం తండాలో రూ.1.28 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి లింగారం తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తాను ఎంపీగా ఉన్న సమయంలో చౌటుపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, ప్రజల ఆశీర్వాదంతో మంత్రిగా అవకాశం లభించిన అనంతరం గ్రామంలో మిగిలిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లింగారం తండాలో రూ.5.45 కోట్ల అభివృద్ధిపనులను చేపట్టామని తెలిపారు. లింగారం తండాలో వీధి దీపాల ఏర్పాటును వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో అవసరమైన బీటీ రోడ్లు, త్రాగునీరు, ఇతర మౌళిక సదుపాయాలతో పాటు అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసే బాధ్యతను తాను స్వయంగా తీసుకుంటానని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు అందించిందని, గత పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయ లేదని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రం లోనూ అమలు చేయని విధంగా తెలంగాణ లో రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వం పేదలకు సొంత ఇళ్లు నిర్మించాలనే ఆలోచన కూడా చేయలేదని, తమ ప్రభుత్వం తొలి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, రెండవ విడతలో 2.5 లక్షల ఇండ్లు, హైదరాబాద్‌కు మరో లక్ష ఇండ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను కొద్ది రోజుల్లో ప్రారంభిస్తామని వెల్లడించారు.రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న మంత్రి, ఇటీవల రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతు భరోసా నిధులను జమ చేశామని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వరి కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ కూడా చెల్లిస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలన్నింటినీ రాబోయే కొద్ది నెలల్లో పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. పాలేరుప్రాంతంలో భూ రీ-సర్వే చేపట్టామని, పరిశీలించి అర్హులైన వారికి పట్టాదారు పాస్‌బుక్ లు అందిస్తామని చెప్పారు. నకిలీ పాస్ బుక్ లను రద్దు చేసి, సర్వే ఆధారంగా ప్రతి రైతుకు న్యాయబద్ధమైన భూమికి పాస్‌బుక్ అందజేస్తామని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలన్నింటినీ నెరవేర్చే ప్రభుత్వంగా ముందుకు సాగుతామని, సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా నిరంతరం కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.అనంతరం లింగారం తండాలో రైతుతో కలిసి పొలంలోకి దిగి స్వయంగా ఎద్దుల అరకపట్టి దుక్కి దున్నారు. రైతులతో మమేకమై వ్యవసాయ పనులపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, డీవైఎస్‌వో సునీల్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, లింగారం తండా సర్పంచ్, ఉప సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం...

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 32 నెలల్లో రూ.21.61 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశాం..
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం..
- రైతుల సంక్షేమానికి పెద్దపీట.. రూ.21 వేల కోట్ల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్..
- ఏదులాపురం, ఖమ్మం రూరల్ ప్రాంతాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం జిల్లా/ఖమ్మం రూరల్, ఆగస్టు 6 (అక్షరం న్యూస్)

పేదల సంక్షేమంతో పాటు గ్రామాలు, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ,

ఖమ్మం రూరల్ మండలంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.గుదిమల్లలో రూ.5 కోట్లతో ఖమ్మం రూరల్ మండలం ప్రకాష్ నగర్ బ్రిడ్జి నుంచి గుదిమల్ల వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు, 2 కోట్ల 10 లక్షలతో కామంచికల్ గ్రామం నుంచి కోయచలక వరకు నిర్మించనున్న బీటీ రహదారి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిమాట్లాడుతూ గత 32 నెలల్లో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని డివిజన్లు 8, 10, 11, 12 పరిధిలో రూ.21.61 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వం గ్రామాలు, కొత్త మున్సిపాలిటీల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసి, ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ, పేదలకు సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.గత పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని, తమ ప్రభుత్వం కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తోందన్నారు. తొలి విడతలో 4.5 లక్షలు, రెండవ విడతలో 2.5 లక్షలు, హైదరాబాద్‌కు మరో లక్ష కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. మూడవ, నాలుగవ విడతల్లో కూడా మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని తెలిపారు. రైతు భరోసా క్రింద ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశామని, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్‌తో పాటు మద్దతు ధర కూడా అందిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి కొత్తగా వృద్ధాప్య, వితంతు పెన్షన్లు కూడా మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.పేదల కష్టాలు తెలిసిన ప్రభుత్వమిదని, భవిష్యత్తులో కూడా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు. ఈ గ్రామానికి మరో రెండు రహదారులను మంజూరు చేస్తామని, మరో రెండు మూడు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేపడతామని పేర్కొన్నారు. నిజంగా అర్హులైన పేదలే ఇందిరమ్మ ఇళ్లను పొందాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.కామంచికల్ గ్రామం నుంచి కోయచిలక వరకు రూ.2.10 కోట్ల వ్యయంతో 1.6 కిలోమీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. గత 32 నెలల్లో కామంచికల్ గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.5.66 కోట్ల నిధులను మంజూరు చేసి పలు అభివృద్ధి పనులు చేపట్టిందని పేర్కొన్నారు.

జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ..

ఏదులాపురంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. ప్రతి పనిని నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కామంచికల్ కు గతంలో వచ్చినప్పుడు సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ప్రస్తుతం ప్రజలకు మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించామని తెలిపారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు నేడు శంకుస్థాపన చేసిన పనులను కూడా నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత మాట్లాడుతూలి గత 25 సంవత్సరాల్లో జరగని రహదారి అభివృద్ధి పనులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చొరవతో జరుగుతున్నాయని తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.75 కోట్లు మంజూరు చేశారని, ప్రతి వార్డును అభివృద్ధి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఆర్డీఓ శ్రీనివాస్, సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దేశ రైతాంగంపై తీవ్ర ప్రభావం

- పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో-కన్వీనర్ చెల్పూరి రాము



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 06/అక్షరం న్యూస్:

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశ రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని గురువారం రోజున జమ్మికుంటలో పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో-కన్వీనర్ చెల్పూరి రాము ఆందోళన వ్యక్తం చేశారు.ఒకవైపు ఎల్‌నీనో ప్రభావం, మరోవైపు ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలు పెరగడంతో ఇప్పటికే రైతాంగంపై తీవ్ర ఆర్థిక భారం పడిందని ఆయన అన్నారు. పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరగడంతో రైతులు అయోమయ పరిస్థితుల్లో వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పత్తి దిగుమతులపై ప్రస్తుతం ఉన్న 11 శాతం దిగుమతి సుంకాన్ని ఎత్తివేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం రైతులపై మరో పిడుగులా మారనుందని చెల్పూరి రాము విమర్శించారు. దిగుమతి సుంకాన్ని తొలగిస్తే విదేశీ పత్తి తక్కువ ధరలకు దేశ మార్కెట్లోకి రావడంతో దేశీయ పత్తి ధరలు పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలు, పెరుగుతున్న సాగు ఖర్చులతో సతమతమవుతున్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరించడం దురదృష్టకరమని ఆయన అన్నారు. పత్తి దిగుమతులపై ఉన్న 11 శాతం సుంకాన్ని యథావిధిగా కొనసాగించాలని, రైతులకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధ హామీ కల్పించాలని, రైతు వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని చెల్పూరి రాము డిమాండ్ చేశారు.

## సౌభాగ్య"తో 5.15 లక్షల కుటుంబాలకు విద్యుత్..

- దేశవ్యాప్తంగా 2.86 కోట్ల కుటుంబాలకు
- విద్యుత్ కనెక్షన్లు..
- లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం
- రఘురాం రెడ్డి ప్రశ్నకు కేంద్రం సమాధానం.



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ ఆగస్టు 6( అక్షరం న్యూస్)

న్యూ ఢిల్లీ: ప్రధాన మంత్రి సహజ్ బిజ్లీ హర్ ఘర్ యోజన (సౌభాగ్య) పథకం ద్వారా దేశవ్యాప్తంగా 2,86,13,424 కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లు కల్పించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో తెలంగాణలో 5,15,084 కుటుంబాలకు విద్యుత్ అందించామని పేర్కొంది. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నలకు కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కృషితో 24 గంటల విద్యుత్‌లో దేశంలోనే ముందంజ..

2025-26 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో దేశవ్యాప్తంగా రోజుకు సగటున 22.36 గంటలు విద్యుత్ సరఫరా జరుగుతుండగా, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక కృషితో ఇక్కడ 24 గంటలు విద్యుత్ అందుతున్నట్లు కేంద్రం వెల్లడించింది. విద్యుత్ పంపిణీ బాధ్యత

రాష్ట్రాల పరిధిలోనే ఉంటుందని, విద్యుత్ వినియోగదారులకు 24ఇ7 సరఫరా

లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొంది.

పీవీటీజీ గృహాలకు విద్యుదీకరణ పూర్తి..

రివ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్ డి ఎస్ ఎస్)లోని పీఎం-జన్‌మన్ కార్యక్రమం కింద తెలంగాణలో 3,884 పీవీటీజీ గృహాలకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయగా, అన్ని గృహాలకు విద్యుదీకరణ పూర్తయినట్లు కేంద్రం తెలిపింది. ఇందుకోసం రూ.6.79 కోట్ల వ్యయానికి ఆమోదం లభించగా, రూ.4.07 కోట్ల కేంద్ర బడ్జెట్ సాయం మంజూరై, రూ.2.07 కోట్లు విడుదలయ్యాయని వివరించారు.

## రూ. కోటి నిధులతో 20 వార్డుకు కొత్త పనులు..

- బీసీ కాలనీలో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు కొలతల పరిశీలన..
- ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో
- అభివృద్ధి పనులకు శ్రీకారం..
- ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తాం..
- 20 వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు



ఖమ్మం జిల్లా/వైరా టౌన్ ఆగస్టు 6 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వార్డులో అభివృద్ధి పనులు వేగం మొదలు..స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో మున్సిపాలిటీ నిధుల నుంచి రూ.1 కోటి మంజూరుకాగా, ఆ నిధులతో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు 20 వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు శ్రీకారం చుట్టారు.ఈ నేపథ్యంలో లి20వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబులి సంబంధిత అధికారులతో కలిసి ప్రతిపాదిత డ్రైనేజీ నిర్మాణ ప్రాంతాలను పరిశీలించి, అవసరమైన కొలతలను సేకరించారు. పనులు నాణ్యతతో, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరేలా చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా 20వార్డ్ కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు మాట్లాడుతూ, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వైరాలి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఆయన చొరవతో 20 వార్డుకు రూ.1 కోటి నిధులు మంజూరయ్యాయని, వాటితో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు.అలాగే వార్డును పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్ది అన్ని మౌలిక సదుపాయాలతో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ;-20వ వార్డుకు అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు కేటాయించిన అందుకుడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ కి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ కు 20వార్డ్ కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు దంపతులుప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పువ్వాళ్ళ రాము,సుతకాని ప్రేమ్ చంద్, యడ్ల పృథ్వి,సుతకాని శ్రీకాంత్ ,జంపన్న, రాకేష్, గురవయ్య, మంగయ్య , సుమన్,మోషే, కళ్యాణ్ రాజారావు, చార్లెస్, లవ్ కుమార్, ముస్తఫా ఇతర నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి లో భూముల రీ సర్వే గ్రామసభ ..

- పాల్గొన్న అధికారులు ప్రజాప్రతినిధులు ..
- పైలెట్ ప్రాజెక్టుగా బ్రాహ్మణపల్లి రెవిన్యూ ఎంపిక..

ఖమ్మం జిల్లా/వైరా టౌన్ ఆగస్టు 6 (అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం భూ వివాదాల శాశ్వత పరిష్కారం, భూ రికార్డుల ఆధునీకరణ లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమంలో భాగంగా గురువారం వైరా మున్సిపాలిటీ ఏడో వార్డు ఫిషరీస్ కాలనీలో బ్రాహ్మణపల్లి రెవిన్యూ పరిధిలోని రైతులకు గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో తాసిల్దార్ సురేష్ బాబు ఏడవ కౌన్సిలర్ పనితీ సైదులు 8వడ్ కౌన్సిలర్ చల్లగా తినకోటయ్య మరియు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు, ఆరు పైలెట్ ప్రాజెక్టు రెవిన్యూ గ్రామాలను ఎంపిక చేయగా అందులో ఒకటి బ్రాహ్మణపల్లి రెవెన్యూ గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పనితి సైదులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం, అధికారులు మాట్లాడుతూ దాదాపు 80--90 సంవత్సరాలుగా రీ సర్వే జరగకపోవడంతో అనేక గ్రామాల్లో హద్దుల వివాదాలు, రికార్డు లోపాలు, విస్తీర్ణ వ్యత్యాసాలు, మ్యుటేషన్ సమస్యలు కొనసాగుతున్నాయి. వీటికి శాశ్వత పరిష్కారం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.రీ సర్వే ఎందుకు?భూముల హద్దుల వివాదాల పరిష్కారం.పాస్‌బుక్, మ్యుటేషన్, పార్ట్-బి/నిషేధిత జాబితా సమస్యల నివారణ.ధరణి రికార్డుల్లోని లోపాల సవరణ.భూమి విస్తీర్ణం, యాజమాన్య వివరాల ఖచ్చితీకరణ.పాత, చిరిగిన రికార్డుల స్థానంలో డిజిటల్ రికార్డుల ఏర్పాటు.రైతులకు కలిగే ప్రయోజనాలుఅత్యాధునిక ఐ+ూూ, జూ=ూ సాంకేతికతతో ఖచ్చితమైన కొలతలు.ప్రతి భూమికి ప్రత్యేక భూ ఆధార్ (దీప్త్రబణప్త్రుతీ) గుర్తింపు.డిజిటల్ భూ రికార్డులు, స్పష్టమైన హద్దులు.అక్రమ రిజిస్ట్రేషన్లు, కబ్జాలకు అడ్డుకట్ట.బ్యాంకు రుణాలు, భూమి కొనుగోలు--అమ్మకాలు సులభతరం.ప్రభుత్వానికి కలిగే ప్రయోజనాలుభూ వివాదాలు, కోర్టు కేసులు తగ్గుతాయి.

ప్రభుత్వ పథకాలు నిజమైన అర్హులకు చేరతాయి.ప్రభుత్వ భూములు, చెరువులు, అడవుల రక్షణ.రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత పెరుగుతుంది.రైతులు తప్పనిసరిగా చేయాల్సినవినోటీసులో



పేర్కొన్న తేదీన సంబంధిత భూమి వద్ద హాజరుకావాలి.భూమి హద్దులను సర్వే అధికారులకు చూపించి సహకరించాలి.ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్‌బుక్/పాత పాస్‌బుక్ లేదా భూమికి సంబంధించిన ఇతర పత్రాలను తీసుకురావాలి.ఉమ్మడి సాగు భూములు ఉంటే వ్యక్తిగత వాటాలుగా విభజించుకోవడం వల్ల భవిష్యత్‌లో యాజమాన్య సమస్యలు తలెత్తవు.రైతులందరూ రీ సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి, తమ భూముల రికార్డులను శాశ్వతంగా సక్రమం చేసుకోవాలని విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి రెవిన్యూ పరిధిలోని రైతులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు సంక్షేమం-ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు ఇదే ప్రజాపాలన లక్ష్యం...వొడితల ప్రణవ్..

- ఇల్లందకుంట మండలం,పరిధిలోని గ్రామాల్లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను నేరుగా ఇంటి ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన ప్రణవ్.
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన,గృహ ప్రవేశంలో పాల్గొన్న ఇంచార్జి..
- గ్రామాల్లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపెడుతున్నాం.



కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 06/అక్షరం న్యూస్:

ప్రజలకు ఉపయోగపడే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రజలకు త్వరగా అందజేస్తున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గడపకు సంక్షేమాన్ని,ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు ప్రజాపాలన ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున ఇల్లందకుంట మండల పరిధిలోని ఇల్లందకుంట మండలం,చిన్న కోమటిపల్లి,టేకుర్తి,బూజునూరు,రాచపల్లి,మల్లన్నపల్లి,శ్రీ రాముల పల్లి,కనగర్తి,లక్ష్మాజీ పల్లి,మల్యాల,వాగొడ్డు రామన్నపల్లి గ్రామాల్లో 24 చెక్కులను దాదాపు ఎనిమిది లక్షలు విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా ఇంటి,ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పట్టణాల్లో,గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు ప్రజలు తమ వద్దకు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందిస్తున్నామని,పార్టీ కార్యకర్తలకు,నాయకులకు ఇదే సూచన చేశామని తెలిపారు.ప్రజలకు సంక్షేమం,అభివృద్ధి విషయంలో రాజీపడమని,ఈ సందర్భంగా శ్రీరాములపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు గృహప్రవేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవాలయ ఛైర్మెన్ రామారావు,మండల అధ్యక్షుడు పెద్ది కుమార్,జిల్లా అధికార ప్రతినిధులు,డైరక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,వార్డు సభ్యులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధిత చిన్నారిని పరామర్శించిన సామాజికవేత్త సబ్బని వెంకట్




కరీంనగర్/హుజురాబాద్/, ఆగస్టు 06/అక్షరం న్యూస్: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకుడు కొయ్యడ మధు కుమార్తె అక్షర (8)ను సామాజికవేత్త సబ్బాని వెంకట్ పరామర్శించారు.

హస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలానికి చెందిన కొయ్యడ మధు కుమార్తె అక్షర ప్రస్తుతం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రమాదంలో చిన్నారికి కుడి చేయి, కుడి కాలు విరగడంతో ఇప్పటికే ఒక శస్త్రచికిత్స నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా సబ్బాని వెంకట్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో పాటు వైద్యులను కలిసి చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. చికిత్సకు అవసరమైన బి-నెగెటివ్ రక్తాన్ని అందించేందుకు రక్తదాతలను సమన్వయం చేసి రక్తదానం జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

అలాగే బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. చిన్నారికి అవసరమైన వైద్య సహాయం, ఇతర అవసరాల కోసం కూడా తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొయ్యడ మధు కుటుంబ సభ్యులు సబ్బాని వెంకట్ అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

## జమ్మికుంటలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు




కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 6/అక్షరం న్యూస్: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారజమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ముఖ్యంగా తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఆయన సిద్ధాంతపరంగా మార్గనిర్దేశం చేస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి ,వికాస్, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ శ్రీనివాస్, టీపీఎస్ రమేష్, బిల్ కలెక్టర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెన్ జీ స్టిక్కర్ కాంపెయిన్



కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 06/అక్షరం న్యూస్:

యువజన కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ ఆధ్వర్యంలో శాంతియుతంగా జెన్ జీ స్టిక్కర్ క్యాంపైన్ ను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కో ఇంచార్జి యశస్వి జైస్వాల్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు థామస్ పాల్గొన్నారు.ప్రజాస్వామ్యం, జవాబుదారీతనం మరియు రాజ్యాంగ విలువల కోసం తమ గళాన్ని పెంచి ప్రభుత్వం నుండి సమాధానం వచ్చేవరకు ఈ పోరాటం చేస్తాం . ఈ ప్రచారం ప్రజల గొంతును విస్మరించలేరని కేంద్ర ప్రభుత్వనికి ఒక రిమైండర్.ఉద్యమం కొనసాగుతుంది. యువత మాట్లాడుతూనే ఉంటుంది.ఈ కార్యక్రమనికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు , జిల్లా కార్యదర్శిలు అజయ్ ,రేవంత్, అసెంబ్లీ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, మండల అధ్యక్షులు శ్రీకాంత్, శ్రీకాంత్ , అసెంబ్లీ ఉపాధ్యక్షులు చిన్నల శ్రీకాంత్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శనిగరం తరుణ్ కుమార్, ఉమ్మడి సందీప్, మండల ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ ,విష్ణువర్ధన్, అరుణ్, రాచపల్లి సాగర్ , సుమన్, రోహిత్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాచపల్లి వంశీ అజిత్, నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609